అ ను బం ధ ము

REGISTERED No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 27 } మద్రాసు 8-9-40 ఆదివారము MADRAS, SUNDAY SEPTEMBER 8, 1940 { No. 154

లండనుపై తీవ్ర విమానదాడి

సిరియాపై ఇటలీ దండయాత్ర సలుపునా?

లండనుపై తీవ్రమగు విమానదాడి

500 విమానములు పాల్గొనుట

యుద్ధము ప్రారంభమైనప్పిమ్మట ఇంతటి తీవ్రమగుదాడి జరుగుట కిదియే మొదటిపర్యాయము

దాడివల్ల కలిగిన నష్టము అత్యల్పమైనది

విమానములనష్టము - జర్మనీవి 21 బ్రిటనువి 5

లండనుపై 6 పర్యాయములు విమానదాడులు

లండను, సెప్టెంబరు 7:—

నేటిదినము దాదాపు 350 జర్మనివిమానములు బ్రిటనుపై దండయాత్ర సలిపినవి. మొదట 150 విమానములు కొంతకాలము గడచినపిమ్మట మరి 200 విమానములు వచ్చినవి. ఎక్కువ విమానములు లండనువైపునకే వెళ్లినవి. కొన్ని విమానములు ఇతర ప్రాంతములకు వెళ్లి దాడి సలిపినవి. నేటిదినము 6 పర్యాయములు లండనుపై దాడి జరుపబడెను. లండనులో నేటిదినము సాయంకాలము 8-55 గంటలకు ప్రథమ శత్రు వైమానిక దాడి హెచ్చరిక గావింపబడెను.

ఇంతటి తీవ్రదాడి ముందెన్నడు జరుగలేదు

నేడు జరుపబడిన దాడియంతటి తీవ్రమైన దాడి యుద్ధము ప్రారంభమైనది మొదలు ఇంత వరకు జరిగియుండలేదనియే చెప్పవచ్చును. లండను ప్రాంతమునకు శత్రువిమానములు రాగానే విమాన ధ్వంసకశతఘ్నులు ఒక వైపునుండి, విమానములలో బ్రిటిషు వైమానికులు మరియొక వైపునుండి శత్రువుల నెదిరించిరి. తీవ్ర మగు పోరాటము జరిగినది.

దాడుల వివరములు

విమానవిధ్వంసక శతఘ్నులకు భయపడి శత్రు విమానములు ఆకాశములో ఎత్తుగ తిరుగుచు అప్పుడప్పుడు క్రిందికి వచ్చి బాంబులను వేయుచుండెను. విమానములశబ్దము, బాంబులు శతఘ్నుల ప్రేలుడు ధ్వని చెవులు పగిలిపోవు విధమున నుండెను. పెక్కు శత్రువిమానములు ధ్వంసమైనవి. ఆ విమానములు క్రిందపడు సమయమునకు వైమానికులు తమవద్ద మిగిలియున్న బాంబుల నన్నిటిని నేలపై ఒకటే పర్యాయము వదలుటవల్ల భయంకర మగు ప్రేలుడు శబ్దము అగ్నిజ్వాలలు ఉదయించెను. ఇది భీకరదృశ్యముగ నుండెనేగాని దానివల్ల కలిగిన నష్ట మేమియు లేదు. లండను ప్రాంతమున పుట్‌బాలుఆట జరుగుచున్నచోటునకు కొంత దూరమున రెండు శత్రువిమానములకు రెండు బ్రిటిష్ విమానములకు సంఘర్షణము జరిగినది. ఆట చూచుటకు వచ్చిన 4 వేలమంది ఆశ్రయములకు పోక ఈ సంఘర్షణము చూచుచునే యుండిరి. శత్రు విమానములు క్రింద పడగానే అందరు హర్షధ్వనులు గావించిరి. లండను జలాను బారేదిపై 15 బాంబులు వేయబడెను. అచ్చటచ్చట మంటలు పైకెగసెను.

కొన్ని ఇండ్లు కూలిపోయినవి

కడచిన 24 గంటలలో జరిగిన దాడుల ఫలితముగ లండను ప్రాంతమున కొన్ని ఇండ్లు ధ్వంసమైనవి. కాని దాడిసుగిసిన అరగంట కాలములోనే మంటలు చల్లార్చబడెను. లండనులో తూర్పు దక్షిణ భాగములపై ఎక్కువగ బాంబులు వేయబడెను. కొన్ని పారిశ్రామిక సంస్థల మీదనూ, కొన్ని ఇండ్లమీదను బాంబులుపడుటచే అవి ధ్వంసమయ్యెను. ఒక రోడులో బాంబుపడి ప్రేలుటచే భూగర్భము నందున్న నీళ్ల కొళాయి గొట్టము, విద్యుచ్ఛక్తి సప్లై చేయు తీగలు ధ్వంసమైనవి. కొంతమంది మరణించిరి. గాయములు తగిలిన వారిసంఖ్య కూడ అధికముగ నుండెను. ఒక ఆసుపత్రి, చర్చి, సామానులతో నిండిన గిడ్డంగికి బాంబులవల్ల నష్టము కలిగెను. లండనుకు ఒకమైలుదూరమున ఎలిపెంటు అండు కాజిలు అనుపేట యున్నది. ఆ పేటలో కార్మికులు అధికముగ నున్నారు. నిన్నరాత్రి ఆ పేటపై ఎక్కువ బాంబులు వేయబడెను. 5 అంతస్థుల మేడపై ఒక బాంబుపడుటచే ఆ ఇల్లు కూలిపోయినది. కాని అప్పటికే ఇంటియందున్న వారు ఆశ్రయముల చేరి యుండుటచే ఒక్కరు మాత్రము మరణించిరి. కొద్దిమందికి గాయములు తగిలినవి. మరియొక వీధిలో మూడిండ్లు కూలిపోయినవి ఒక చర్చి ధ్వంసమయ్యెను. ఒక బాంబు రోడుమీదపడి ప్రేలుటచే ఆ రోడుపై బండ్లు నడుచుటకు వీలులేకపోయినది. కూలిపోయిన ఇండ్ల గోడలమధ్య కొన ఊపిరితో వున్నవారిని రక్షించుటకై వెంటనే పనులు ప్రారంభింపబడెను.

ఇతరప్రాంతములపై దాడులు

లండను, సెప్టెంబరు 7:—

ఇంగ్లాండుపై దాడివెడలివచ్చిన శత్రువిమానములను ధేమ్సునది ముఖద్వారమువద్దనే బ్రిటిషు విమానము లెదరించినవి, నేటిదినము శత్రువిమానములు లండనుదాడిపై ప్రత్యేకశ్రద్ధ వహించినది గాని ఇతర ప్రాంత్యములకు అల్పసంఖ్యవిమానములను పంపిరి. కెంటుజిల్లా నగరములపై కొన్ని బాంబులు వేయబడెను. ఎంత నష్టము కలిగినదో వివరములు తెలియలేదు. సర్రే ఎస్సెక్సు జిల్లాలయందలి నగరములమీద కొన్ని బాంబులు వేయబడెను. ఇంగ్లాండు వాయవ్యపు దిక్కున నున్న కొన్ని గ్రామములపై బాంబులు వేయబడెను. పెక్కుగ్రామములకు నష్టము కలిగినది. ఒకబాలుర వైద్యశాలపై బాంబులు పడెను గాని, ఎవ్వరును మరణించలేదు. ఇంగ్లండు ఆగ్నేయపు దిక్కున నున్న ఒక గ్రామములో 9 సంవత్సరములవయస్సుగలబాలిక ఆశ్రయమునుచేర పరుగెత్తుచుండ జర్మని వైమానికులు ప్రేల్చిన తుపాకిసుండ్లవల్ల ఈ బాలిక మరణించెను.

బస్సు ఎదుట బాంబుపడుట

లండనులో ప్రయాణికులతో నిండిన ఒక బస్సు ఎదుట బాంబుపడెను. ప్రయాణికులలో పెక్కుమందికి గాయములు తగిలినవిగానిఎవ్వరు మరణించలేరు. ఒక వైపున శత్రు విమానములదాడి సాగుచున్నను లండనులో మోటారుబస్సులు నడచుచునే యుండెను. వీధులలో ప్రజలు తిరుగుచునే యుండిరి. కొంతమంది మురికి నీటి కాలువలలో దాగుకొని అపాయము తప్పించుకొనిరి.

శత్రువిమానముల నష్టము

లండను, సెప్టెంబరు 7:—

6 వ తేదీనాడు మొత్తము 46 శత్రు విమానములు ధ్వంసము చేయబడెను, నేటిదినము ఇంత వరకు వచ్చిన వార్తలనుబట్టి చూడ 21 శత్రు విమానములు ధ్వంసమైనవని తెలియుచున్నది. బ్రిటిష్ విమానములు 5 ధ్వంసమైనవి.

మరికొన్ని వివరాలు

లండను, సెప్టెంబరు 7:—

నేటిదినము లండనుపై శత్రువులు జరిపిన దాడులయందు ఎక్కువసంఖ్య విమానము లుపయోగింపబడెనని, చూచినవారు చెప్పుచున్నారు. కనీసము 500 విమానములు దాడిసలిపి యుండునని ఒకరుచెప్పిరి. ఒకప్రదేశమున ఒకయంత్రాగారముపై బాంబుపడెను గాని యంత్రాగారమునకు ఎక్కువనష్టము కలుగలేదు.

లండనులో యంత్రాగారములపై అధికముగ బాంబులు వేయబడెను గాని దీనివల్ల ఎక్కువ నష్టము కలుగలేదు. విద్యుచ్ఛక్తితీగలు చెడిపోవుటచేత కొన్నిచోట్ల దీపములు ఉపయోగింపవీలులేకుండెను. కొన్నిచోట్ల దీపములు మండలేదు. రోడ్లపై బాంబులు పడుటవల్ల ప్రయాణ సౌకర్యములకు అభ్యంతర మేర్పడెను.

ఫ్రాన్సు మాజీ ప్రధానుల అరెస్టు

దేశమునకు అపాయకారకులను ఆరోపణ

పోలీసు కాపుదలక్రింద నుంచబడిరి

విచీ, సెప్టెంబరు 7.—

ఫ్రాన్సు మాజీ ప్రధానులగు డెలడియరు, రెయినాడ్‌గార్లను, ఫ్రెంచి మాజీ సర్వసేనానిగారు లిస్‌గారిని పెటెయిను ప్రభుత్వమువారు అరెస్టు చేసినట్లు హవాస్ వార్తాసంఘముద్వారా తెలియవచ్చుచున్నది. దేశమునకు అపాయకరులగువారిని యుద్ధము ముగియువరకు అరెస్టుచేసి నిర్బంధములో నుంచుటకు అధికారము గైకొనుచు ఆ ప్రభుత్వము ఇటీవలచేసిన చట్టము ప్రకారమే వీరిని అరెస్టుచేసినది వీరిని చాటాక్ గియాన్‌దగ్గర పోలీసు కాపుదల కింద నుంచిరి. రయాం సుప్రీంకోర్టు మేజిస్ట్రేటు యెదుట వీరు హాజరు కావలసియుండును. (యూటరు)

ఇండో-చైనా తగాదా

జపానుసేనలకు మార్గమిచ్చుటకు ఒడంబడిక

లండన్, సెప్టెంబరు 7 —

ఫ్రెంచివారికిని, జపానువారికిని ఒడంబడిక కుదిరినదని ఇండో-చీనానుండి నమ్మకముగా తెలియుచున్నది. టాంకింగు రాష్ట్రముద్వారా చీనా సరిహద్దులకు జపానుసైన్యములను వెళ్లనిచ్చుటకు ఫ్రెంచివారు ఒడంబడినట్లు తెలియుచున్నది. జపానుసేనలు హెయిపాంగుసులోదిగి, రైలు స్టేషను ప్రాంతమును వదలకుండ ఫ్రెంచిదేశములోనుండి రైలుమీద వెళ్లవచ్చును. తమకు ఫ్రెంచివారిదేశములో విమానాశ్రయములు కావలెనని జపానువారు కోరినకోర్కె నిరాకరింపబడినదనివార్త తెలుపుచున్నది.

(యూటరు)

* * *

విరుద్ధ వార్తాప్రచారము

లండను, సెప్టెంబరు 7:—

ఇండో-చీనా విషయమై ఫ్రాంసు, జపాను దేశములమధ్య జరుగుచున్న రాయబారముల విషయమై విరుద్ధవార్తలు ప్రచారములో నున్నవి. ఒడంబడిక కుదిరెనని హాంకాంగువార్త తెలుపుచుండగా హవాస్ ఏజన్సీవారు మరియొక విధముగా చెప్పుచున్నారు. విచ్చీకిని టోకియోకును సరాసరిగా రాయబారములు అనుకూలభావమున జరుగుచున్నదని వీరు తెలుపుచున్నారు. ఫ్రెంచి ఇండో-చీనా అధికారులకు అచ్చటి జపాను ఇనస్పెక్టరుకును చర్చలు సంతృప్తికరముగా జరుగుచున్నవనిగూడ ఏజన్సీవారు చెప్పుచున్నారు. (రూటరు)

బర్మామంత్రివర్గము రాజీనామా

విశ్వాసరాహిత్యతీర్మానము నెగ్గుట

రంగూను, సెప్టెంబరు 7:—

యు. ప్యూ మంత్రివర్గముపట్ల అవిశ్వాసము ప్రకటించుయు బాపేగారి తీర్మానమును బర్మాఅసెంబ్లీ నేడు 81-32 ఓట్లతో ఆమోదించెను. ఈ తీర్మానము ప్రతిపాదించుటపుయు, బాపేగారికి అసెంబ్లీయందు ఆగస్టు 29 వ తేదీని అనుమతి యివ్వబడి దానిచర్చ నేటికి నిర్ణయింపబడెను.

యూరోపియనుసభ్యులు ప్రతిపాదనకు ప్రతికూలముగా ఓటుచేసిరి. భారతీయసభ్యులు అటూ యిటూ ఓటుచేసిరి. రాజీనామా యిచ్చిన మంత్రులు యుసాగారు అడవులశాఖమంత్రియును, యు బాధాన్‌గారు వాణిజ్యశాఖమంత్రియును, సాపోచిట్‌గారువిద్యాశాఖమంత్రియును ప్రతికూలపక్షముతో ఓటుచేసిరి. యుసాగారు బహుశా క్రొత్త మంత్రివర్గము ఏర్పడు తురని ఎంచబడుచున్నది.

మంత్రివర్గ రాజీనామా

యుప్యూ మంత్రివర్గము రాజీనామా నిచ్చునని తెలియుచున్నది. ముందుగా రాజీనామా యిచ్చిన మంత్రులును 6 గురు పార్లమెంటరీ సెక్రెటరీలును అవిశ్వాస తీర్మానమునకు అనుకూలముగా ఓటు చేయుటబట్టి నేడు తీర్మానము నెగ్గెను.

మంత్రివర్గము రాజీనామాలను గవర్నరుగారికి అందజేసినట్లును, తిరిగి క్రొత్తమంత్రివర్గ మేర్పడేవరకు తన్ను అధికారములో నుండుమని గవర్నరు గారు ఆడిగినట్లును సాయంకాలమున ప్రధాని యుప్యూగారు ఆసోసియేటెడ్ ప్రెస్సుకు జెలిపిరి (అ. ప్రె)

సిరియాపై ఇటలీ కన్ను

జర్మనీ వత్తాసి

ఆర్మిస్టిస్ కమిషనుసభ్యుని పంపనుండుట

సిరియాను నిరాయుధ మొనర్చుటకు ఇటాలియనులు చేసినపని

కెయిరో, సెప్టెంబరు 7:—

ఇటాలియను ఆర్మిస్టిస్ కమిషను సిరియా విషయమున కోరినకోరికలను బలపరచుటకు జర్మనీ ఆర్మిస్టిస్ కమిషను ప్రతినిధిని త్వరలో సిరియాకు పంపును. (పరాజితమగు ఫ్రాన్సు దేశము ఇటలీ జర్మనీలతో చేసికొన్న యుద్ధ విరామపు ఒడంబడికలపరతులను అమలుపరచుటకు నియమింపబడిన కమిషనులకు ఇటాలియను జర్మను ఆర్మిస్టిస్ కమిషనులని పేరు.) సిరియా విషయమున కోరికలుకోరుచున్న ఇటాలియను ఆర్మిస్టిస్ కమిషను సభ్యులు ఆగస్టు 28 వ తేది నుండి బెయిరూటులోనున్నారు. పరాజితమగు ఫ్రాన్సుయొక్క సామ్రాజ్యములో భాగమగు సిరియాలోగల యుద్ధసామగ్రియొక్క జాబితా వ్రాయుటకు, సిరియాలో నిర్బంధితులగు ఇటాలియనులు విడుదలయనట్లు చూచుట, ఇవియే ఈ ఇటాలియను కమిషను ఇక్కడ ఉండుటకు ఉద్దేశ్యములని పైకి చెప్పుచున్నారు.

ఇటాలియనులు చేయుచున్నపని

ఈ కమిషనుసభ్యులు సిరియాలోగల ఫ్రెంచి విమానములను మెల్లమెల్లగా సిరియానుండి తొలగించుచున్నారు. సిరియాను ఈ విధముగా ఆయుధరహిత మొనరించి బలహీనపరచిన తర్వాత సులభముగా ఆక్రమింపవచ్చునని ఇటలీ ఊహ.

ఈ ఇటాలియను కమిషనుసభ్యుల బసబెయిరూట్ ప్రభుత్వభవనములో, ఈ సభ్యులిక్కడికి వచ్చినది, బసచేసినది, వీరైనంతవరకు ప్రజలకు తెలియకుండ రహస్యముగా ఉంచిరి.

(యూటరు)

ఫజులులుహక్కుగారి నిందలకు మహాత్ముని సమాధానం

శుక్లాగారికి ముందు వ్రాస్తే మర్యాదగా ఉండేది

విశ్వాకేసు పరామర్శ

బొంబాయి, సెప్టెంబరు 8:—

నేడు వెలువడ్డ హరిజన్ పత్రికలో విశ్వాకేసు సందర్భమున బెంగాలుప్రధాని ఫజులులుహక్కుగారు గావించిన ఆరోపణలకు గాంధి మహాత్ముడు సమాధానమిస్తూ యీ క్రిందివిధంగా వ్రాశారు.

"భారతదేశంలో అన్ని రాష్ట్రాలలోను బెంగాలురాష్ట్రం మిక్కిలి పెద్దది. మౌల్వీసాహెబు ఫజులులుహక్కుగారిప్పుడు ఆరాష్ట్రంలో ప్రధాన మంత్రిగావున్నారు. వీరు చెనుక భారతకాంగ్రెసులో సభ్యులుగా వున్నారు. కాంగ్రెసుమీద అత్యధికమైన అభిమానమునప్పుడు వీరు చూపించేవారు. ఇప్పుడు వీరు కాంగ్రెసుపై ద్వేషాలు కందరికీ అత్యధికమైన నిరసనభావమును కలిగించగోరి నాకొక బహిరంగలేఖను వ్రాసి దానిని పత్రికలలో ప్రకటించారు.

"ముస్లిములకు మనస్తాపమును అవమానమును కలిగించడానికి యేయేపనులను చేయువలెనో వాటన్నిటినికూడా కాంగ్రెసువారు చేశారు. దేశంలో యితర అల్పసంఖ్యాక సంఘాలకుకూడా కాంగ్రెసు ప్రజాపరిపాలనవారు లు చాలా సారులు అధికమైన అన్యాయమును కలుగజేశారు. కాంగ్రెసు మంత్రులు చేసిన అన్యాయాలను యెప్పటికప్పుడు నేను పత్రికలలో ప్రకటిస్తూనే ఉన్నాను. చాలాసార్లు మీపాహకారంతోను మీ అమోదంతోనుకూడా కాంగ్రెసుమంత్రులిటువంటి అన్యాయాలను చేశారు. దేశంలో పెక్కులక్షలమంది ముస్లిములకు యితరులకు కాంగ్రెసు మంత్రులవల్ల అత్యధికమైన అన్యాయం జరిగింది. కాంగ్రెసువారి ప్రజాపాలనరథం చక్రాలు నిరాఘాటంగా సంచరించాయి" అని మౌల్వీసాహెబుగారు వ్రాశారు.

నాసహకారంతోను నాఅమోదంతోను కాంగ్రెసుమంత్రులు అన్యాయంచేశారని. హకుగారు నామీద నిందమోపారు. ఈవిషయంలో నేను నిర్దోషినని చెపుతున్నాను. కాంగ్రెసువారివల్ల యెవరికైనా అన్యాయం జరిగినట్టు నాకు తెలుపబడిన ప్రతివిషయంలోను నేను విచారణజరుపుతూనేవున్నాను. కాంగ్రెసువారుచేసినపని సరియైనదికాదనే నమ్మకం నాకు కలిగినపుడెల్ల నేను బహిరంగంగా కాంగ్రెసువారి చర్యను సరిసిస్తూనే వున్నాను.

విశ్వాహత్యకేసులో యియ్యబడిన తీర్పువల్ల నిర్దోషులైన ముస్లిములకు దారుణ శిక్షలు విధించబడ్డాయి అని హకుగారు వ్రాశారు. దీనిమీద అభిప్రాయం తెలుపవలసిందని నన్నుకోరారు. గతనెల 14 వ తేదీని వెలువడిన హరిజనపత్రికలో 244 వ పేజీలో దీనిని గురించి నేనువ్రాసినవ్యాసం ప్రకటించబడివుంది. దానిని హకుగారు చదివివుంటే నన్నీప్రశ్న నడిగివుండరు. దానిలో నేను వెల్లడించిన భావాలన్నిటిని నే నిపుడుగూడ కలిగియేవున్నాను. "మధ్యరాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రుల కధికమైన పలుకుబడివుంది. ఆకారణంవల్లనే న్యాయస్థానంలోకూడా ముస్లిములకు దారుణమైనఅన్యాయం జరిగింది." అని హకుగారు వ్రాశారు. ఈ కేసులో పోలీసువారున్నూ ఫిర్యాదులున్నూ అక్రమంగా ప్రవర్తించివుండి వుంటేదానికి కాంగ్రెసు మంత్రుల కేవిధమైన బాధ్యతలేదు. ఈలాగు న్యాయస్థానాలలో అనేకసారులు ఇండియాలోను ఇతరదేశాలలోను కూడా అన్యాయం జరుగుతూనే వుంటుంది. అందుకు పోలీసువారి మీద నిందమోపుతూ వుంటారు గాని దొరతనంవారిమీద యెవరూ నిందమోపరు. ప్రబలమైన దర్శనం కనబడితే గాని దొరతనంమీద నింద మోపగూడదు. ఫిర్యాదులు అక్రమంచేసేలాగు దొరతనంవారు ప్రోత్సాహపరిచారనడానికి తగిన నిదర్శనాలను హకుగారు చూపించి వుండలేదు.

మధ్యరాష్ట్రాల లెజిస్లేటివు అసెంబ్లీలో ప్రధానమంత్రి పండిత శుక్లగారుచేసిన వుపన్యాసంలో కొన్నిమాటలను గురించి కోర్టువారు కొన్ని రిమార్కులను చేశారని హకుగారు వ్రాశారు. అటువంటిమాటలను "శుక్లగా రనడంవల్ల కేసులో న్యాయాలకు అన్యాయం జరగడానికి అవకాశంవుంది గనుక అలాటిమాటలను చెప్పడం రాజకీయంగా అనుచితం" అని కోర్టువారన్నారనవచ్చునేగాని పోలీసువారితోను ఫిర్యాదులతోను శుక్లగారికి సంబంధం వున్నదని కోర్టువారుచెప్పి వుండలేదు. అదిగాకుండా కోర్టువారాలాగు అనడంవల్ల వారి రిమార్కులకు న్యాయశాస్త్రప్రకారం యేమీ విలువకలుగదు. మీరు అసెంబ్లీలో చేసిన వుపన్యాసమును గురించి సమాధానం చెప్పవలసిందని కోర్టువారు శుక్లాగారిని కోరియుండలేదు. అలాగు కోరకుండా కోర్టువారు యిటువంటి రిమార్కులను చేయడం ఉచితంకాదేమో అనికూడా నేను తలస్తున్నాను. దీనినిగురించి భారత కాంగ్రెసు మహాసభాధ్యక్షునకు శుక్లాగారు వ్రాసిన వుత్తరంలో అసెంబ్లీలో తన వుపన్యాసమును గురించిన సమాధానం సంపూర్తిగానే వుంది. "జగదేవరావును యెవరో హత్యచేశారు. చాలామందికి బలమైన గాయాలు కూడా తగిలాయి కాని నేరంచేసినవారు శిక్షింపబడకుండా తప్పించుకొని పోగలిగినందుకు మేము చాలా విచారిస్తున్నాము." అని అపీలు కోర్టువారు తమ తీర్పులో వ్రాశారు. ఇటువంటి గొప్పనేరం చేసినవారికి శిక్షపడకుండాపోవడం శోచనీయమేగాని యిందులకు ముస్లిములు కాంగ్రెసు మంత్రులమీద నిందమోపడం న్యాయం కాదు. ఈకేసులో అన్యాయం నిజం హిందువులకే జరిగింది గాని ముస్లిములకు జరగలేదు. హిందువులమీద పోలీసువారు కేసుచేయలేదు. ముస్లిములలో మెజారిటీ బలమైనగాయాలు తగలలేదు. సాక్ష్యముయొక్క విలువను నిర్ణయించడంలో జిల్లాజడ్జీ పొరబాటు పడివుండవచ్చును. ముస్లిములలో అరుగురికి జడ్జీ మరణశిక్ష విధించాడు. దీనినిగురించి ఉచితజ్ఞులందరూ బాగా ఆలోచించవలసే వుంటుంది. మరణదండన విధింపబడిన వ్యక్తులు నేరంచేసివుండకపోతే ముస్లిములలో మరికొందరు నేరంచేసివుండాలి సుంటుంది. ముస్లిములు కొందరు ఒకహిందూ నాయకుని చంపారు. మరి చాలామంది హిందువులకు బలమైన గాయాలను కలుగజేసారు. ఇటువంటి దారుణకృత్యాలను పలిపినవారు తమకు శిక్ష విధించబడకుండా తప్పించుకొని పోయారు. ఇందుకు హకుగారేమో విచారమును వెల్లడించలేదు. తనతోడి ప్రధానమంత్రియైన శుక్లాగారి మీద యిటువంటి నిందను మోపడానికి ముందుగా హకుగారు శుక్లాగారికి వ్రాసి తెలుసుకొని వుంటే మర్యాదగా వుండేది." అని గాంధిమహాత్ముడు వ్రాశాడు. (అ. ప్రె)

* * *

జగదేవరావు పలేలు హత్యకేసు వివరాలు

మధ్యరాష్ట్రాలలో విశ్వ, అనే గ్రామంలో 17-8-1939 వ తేదీని హిందువులకు ముస్లిములకు కొట్లాట జరిగింది. జగదేవరావు పలేలు అను కాంగ్రెసునాయకుని ముస్లిములు హత్యచేశారు. చాలామంది హిందువులకు బలమైనగాయాలు తగిలాయి. ముస్లిములలోకూడా కొందరికి గాయాలు తగిలాయి మరునాడు 11 మంది ముస్లిములను పోలీసువారు అరెస్టుచేశారు. పోలీసువారు 48 మందిమీద కేసుచేశారు. జిల్లాజడ్జి 12 మందిని వదలేశాడు 6 మందికి మరణశిక్ష వేశాడు 25 మందికి యావజ్జీవ ద్వీపాంతరశిక్ష వేశాడు. శిక్షితులు నాగపూరు హైకోర్టులో అపీలుచేశారు. 31 మందిని విడుదల చేయవలసిందనిన్నీ వారిమీద నేరం రుజువు కాలేదనిన్నీ హైకోర్టువారు తీర్పుచెప్పారు. వారితీర్పులోని విషయాలన్నిటినీ ఫజులులు హకుగారు వివరిస్తూ వ్రాసినలేఖ 1940 ఆగస్టు నెల 28-తేది బుధవారంనాడు వెలువడిన ఆంగ్ల దినపత్రిక 3-వ పేజీలో ప్రకటించబడెను.

(అ. ప. సం.)

భారతీయుల కనీసపుకోర్కెల నిరాకరణము

సత్యాగ్రహ సంసిద్ధత

కేరళరాష్ట్రమున కాంగ్రెసు ఉత్సాహము

డా॥ పట్టాభి సీతారామయ్యగారి పర్యటన విశేషములు

మద్రాసు, సెప్టెంబరు 8:—

సుప్రసిద్ధ ఆంధ్రనాయకులగు డా॥ పట్టాభి సీతారామయ్యగారు కేరళరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారి ఆహ్వానముపై సెప్టెంబరు రెండవ తేదీ మొదలు 7 వ తేదీ వరకు అయిదురోజులు వుత్తర దక్షిణ మలబారు రాష్ట్రములందు 408 మైళ్లు సంచార మొనర్చి పెక్కు బహిరంగసభలలో నుపన్యసించి, కాంగ్రెసు సందేశమును వ్యాప్తిగొంపించి, 7 వ తేదీ వుదయం మద్రాసు చేరిరి.

వారి సంచారమునుగూర్చి శ్రీ బాగ్‌లో మా ప్రతినిధి సందర్శించి అడుగగా వారిట్లు సెలవిచ్చిరి.

"సామాన్యంగా వెళ్లినచోట్ల, సభ అయిన తరువాత ఒకగంటసేపు ప్రశ్నోత్తరములకు వినియోగింపవలసి వచ్చేది.

రెండవ తేదీన తెలిచేరీలో సాయంత్రము 5½ గంటల మొదలు రాత్రి 8½ గంటల వరకు సభ జరిగింది. మూడవ తేదీన కన్ననూర్‌లో సాయంత్రం 7½ గంటల మొదలు 10 గంటల వరకు సభ జరిగింది. ప్రతిచోటా కూడా యువకులుచేసే ప్రశ్నయేమిటంటే 'కాంగ్రెసు ఏల సమరమునకు దిగదు?' 'సంధి వలదు సమరము కావాలి' అను ముద్రావాక్యములు చాలా చోట్ల యువకులు ప్రయోగించుచుండిరి. దక్షిణ మలబారులో వీరి యొక్క ప్రభావము లేదు. వుత్తర మలబారులో జనిమ్మల యొక్క ఒత్తిడి. ఎక్కువగా నున్నచోట కొంచెము కనుపిస్తున్నది. సమరమును ఉప్పించి ఏవిధముగనైన రాజీకొరకు పెద్దలు యత్నించుచున్నారని యువకుల అపోహ. అందుకు సమాధానముగ డా॥ పట్టాభిగారిట్లు చెప్పిరి.

భారతయుద్ధమునకు సత్యాగ్రహమునకు సారూప్యము

"పాండవులు పన్నెండు సంవత్సరములు అరణ్యవాసమును, విరాటరాజు కొలువునందు ఒక సంవత్సరము అజ్ఞాతవాసమును సలిపిన పిమ్మట, కత్తి కఠారులు, బాణములు, విల్లులు పుచ్చుకొని వెంటనే యుద్ధమునకు దిగలేదు. మధ్య శ్రీ కృష్ణుని రాయబారము జరిగెను. ధృతరాష్ట్రుడు చిన్నప్పటి నుంచి యు, పాండవులను పెంచిన మక్కువ చేత వారి సగభాగమును వారి కియ్యవలెనను ఇచ్ఛ ఆయనకి లేకపోలేదు. కాని, వీలైనచో దుర్యోధనుడు సర్వ రాజ్యమునకు అధిపతిగా నుండుట కూడా అతనికి సంతోషమే. దీనినే ధృతరాష్ట్రి వాదమని వాడుదుము. ఆంగ్లేయులకు, భారతీయులను సమాధానపరచవలెనను కోర్కె లేకపోలేదు. రాజ్యము మాత్రము ఇచ్చుటకు ఇష్టములేదు. భారతసమరమునకు పూర్వము కనీసము పాండవులు అయిదుగురు సోదరులకు అయిదు గ్రామములైన నిమ్మనియు కట్టకనీసము అయిదుగురకు అయిదు గృహములైన ఇవ్వవలెననియు కోరియుండిరి. అందుకు గూడా దుర్యోధనుడు ఒప్పుకొన జాలడయ్యెను. అప్పుడు సమరము నిశ్చయమనియు శాంతివలదను నిర్ణయము వారుచేసికొనిరి. సంధివద్దని వారి వుద్దేశ్యము కాదు. సంధికివలయు యత్నములన్నియు జరిపి, తాము అనవసరపు నింద పాలగ్గా, దోషము ఎదుటివారిపైనేసి పాండవులు యుద్ధము ప్రారంభించిరి. అందుచే వారు దేశములో గ్రామపద మహారాజాది మహానుభావుల సహాయమున పొందగల్గిరి.

సత్యాగ్రహ సమరము కురుక్షేత్ర ధర్మయుద్ధమువలెనే ధర్మమైనయుద్ధము. గాని శత్రువులపైబడి, దాడివెడలి, వారినిచంపి రక్తపాతముచేసి, రౌద్రభీభత్స భయానకభూయిష్ఠమైన సమరమును సలుపు తత్వమునుగలది కాదు. అందుచే గాంధీ మహాత్ముడు విశ్వంబనము చేయుచున్నాడు. మొదట, శత్రువు కష్టములో నున్నప్పుడు అతనిని కలవరపరచుట అధర్మమని యెంచెను. ఫ్రాన్సు పతనమునొందగనే భారతభూమిని స్వతంత్రదేశముగ ప్రకటించవలెనని కోరినాడు. ఏదోవిధమైన 'స్వతంత్ర సమాన భాగస్వామ్యము' ఇచ్చెదమను కళ్ళనీళ్ళతుడుపు మాటలు వారుచెప్పినపుడు పోనీ దీనితత్వమెట్టిదో నని పరిశోధించెను వారి వాగ్దానము హృదయపూర్వకమైనదే యైనచో—ఏవిధముగ 11 రాజ్యధానులలో బాధ్యతాయుత ప్రభుత్వమున్నదో, ఆ విధమైన బాధ్యతాయుత ప్రభుత్వముగాకపోయినను,—'జాతీయ పరిపాలనము'—అనగా కేంద్ర శాసన సభలో యుండెడి వివిధ కక్షులవారందరికి విశ్వాసము కలిగించునట్టివియు ద్విధ రాజధానులతో సహకార మొనర్చునట్టివియు అయిన జాతీయ పరిపాలనా వర్గమును కేంద్రమున స్థాపింపుమని కోరిరి. అట్టి కోర్కెల గూడా వారంగీకరించలేదు.

ఎగ్జిక్యుటివ్ కౌన్సిలు స్థానములు

వైస్రాయి కార్యవర్గమునందు 12 స్థానములు వారు ఏర్పాటు చేసినట్లును అందులో 9 స్థానములు అనుద్యోగియులకిచ్చుటకు సంసిద్ధముగ నున్నట్లును తెలియవచ్చుచున్నది. కాంగ్రెసువారంగీకరించునో వీరికి 3 స్థానములు ఇయ్యబడును. లేనిచో తక్కిన ఆరుస్థానములు అట్లుండి 8 స్థానములు ఇవ్వదున్న వుద్యోగేతరులకేటాయించబడును. ఏపరిస్థితులలోనైనను, సివిలియన్ వుద్యోగస్థులకు మూడుస్థానములు తప్పవు. మనము యుద్ధమునకు సహాయము చేయుటకు సన్నద్ధముగ నుండియున్నను, అంగబలమును, అర్థబలమును సమకూర్చుటకు సిద్ధముగ నుండియున్నను, మనమిచ్చు అర్థమును, మన మొసంగు అంగబలమును పరిపాలించు అధికారమాత్రము సంపూర్ణమైన జాతీయపరిపాలనక్రింద నుండగూడదని వీరి తాత్పర్యము. 9 గురి మంత్రులపైననూ మూడ్గురు సివిలియన్ వుద్యోగులు కాపలా కాయవలెను! మనము మనుష్యులను, సొమ్మునుఇచ్చుటకు తగినవారమేగాని వారిని సంబాళించుటకు అర్హులముగామని గదా దీని అర్థము! ఇందుకు ఇంత కష్టపడి, ప్రభుత్వమువారు అర్థబలమును సంపాదించినను, రోజుకు 13 కోట్లు వ్యయమగుచున్న యుద్ధమునకు, 870 రోజులకు 4,800 కోట్ల రూపాయలు ఖర్చైయుండ మనము యిచ్చువది రెండు, మూడుకోట్లే. అనగా మూడుగంటల నేపు యుద్ధమునకు మాత్రమే సరిపడియుండును. గనుక 4,800 కోట్లు రూపాయల సంపాదింపగలిగిన ఆంగ్లేయులు మూడు కోట్ల రూపాయలు సంబాళించలేకపోయి మనలను ఆశ్రయింపలేదు. కాన ఆంగ్లేయులు మనవల్ల కోరునది. నైతిక బలము. ఆంగ్లేయులు, ఆంగ్లదేశము వెనుక భారతభూమి యావత్తును ఒక్కరీతిగ ఒత్తాసి నొసంగుచున్నారని లోకులకు చెప్పవలెననికుతూహలులైయున్నారు. అట్టి కుతూహలమును కాంగ్రెసువారు కొనసాగింప నిచ్ఛట లేదు.

కురుక్షేత్రసామ్యము

ఆనాటి కురుక్షేత్రయుద్ధమైనా, ఈనాటి ఆంగ్ల జర్మనుయుద్ధమైనా నీతి బలముమీద ఆధారపడుచున్నది గాని అర్థబలముమీదను అంగబలముమీదను ఆధారపడియుండుట లేదు. ఈనాటి యుద్ధపు రణరంగము భూతలమా, జలాశయమా అంతరిక్షమా యని మనము చర్చించుకొనవచ్చును. అసలురంగస్థలము లేడియో. అందులో వారికి వీరు, వీరికివారు, ఏనాటి కానాడు, ఏక్షణమున కాక్షణము వుత్తరప్రత్యుత్తరము లొసంగుకొనుచున్న విషయము లోకవిదితమే. ఆనాడు హిట్లరు ఏమనెను? "85 కోట్ల భారతీయులకు స్వతంత్రము సంసుచో మీ పాదములమీదపడి నేను మ్రొక్కెడివాడను" అని ఆంగ్లేయులకు పంపినసందేశము అందుకు తార్కాణము. ఈనాడు తిత్రి ఏమి ప్రగల్భములు కొట్టుచున్నాడు? "45 కోట్ల జనమును మీయిచ్ఛవచ్చినరీతిని దారిద్ర్యమునందును, ఆసౌఖ్యమునందును అప్పుడప్పుడు వుంచుట మీకు ధర్మముకాదు. అది నేనంగీకరింపజాలను" అని డంబముగ చెప్పుచున్నాడు.

సవతి సూటీపోటీల సామ్యం

కాబట్టి పెనిమిటి దబ్బణం అటుండ, సవతి సూటీపోటీలు దుర్భరములు. ఇంగ్లీషువారికి ఇది తెలియకపోలేదు గాని రంగడ్డీ లింగడ్డీ స్నేహము కొట్టెకాడనే పరిశోధనను వచ్చుచున్నది. ఆనాడు కురుక్షేత్ర యుద్ధమునందుగూడా అర్జునుడు నీతిబలము నాశ్రయించి; నాడు దుర్యోధనుడు పశుబలము నాశ్రయించినాడు. ఇదిజ్ఞప్తికి తెచ్చుకొన్నపుడు శ్రీ కృష్ణుడు తన మందిరమునందు శయనించి యుండగా నిద్రమేల్కాంచగనే దుర్యోధనుడు పోయి సహాయ మర్థించుటయు అర్జునుడు గూడా ఏ తదర్థమే అచ్చటికి పోయి వుండుటయు దుర్యోధనునకు శిరోభాగమునను, అర్జునునకు పాదముల వైపునూ ఆశ్రయమిచ్చి యుచ్చటించుచున్నపుడు "మీకు నేను కావలెనా? నా సైన్యము కావలెనా" అని శ్రీ కృష్ణుడడుగగా దుర్యోధనుడు శ్రీ కృష్ణుని సైన్యము నడుగుటయు, అర్జునుడు కృష్ణునే అడుగుటయు,—యిట్లు పాండవులకు సైన్యములేని శ్రీ కృష్ణుడును పాండవులకు కృష్ణుడులేని సైన్యములనుసంధించి యుండుటయు, యుద్ధములో ఎవరు గెల్చినది మనము ఎరుగుదుము. కాబట్టి శ్రీ కృష్ణుని నీతి బలము, ఎటువైపున్నదో జయముగూడా అటే గలిగినది. ఆంగ్లేయులు పురాణములయందు ఇట్టి కథను వెంటనే జ్ఞప్తికి తెచ్చుకొనజాలకున్నారు. కాన ఈ దేశపు సంప్రదాయము వారు తెలుసుకొనుటయుక్తము. అందుచేత ఇంత అవకాశము ఆంగ్లేయులకు యిచ్చియున్నాము. ఈ రోజున కాంగ్రెసువారు తొందరపడుచున్నారని ఎవరును చెప్పజాలరు సంవత్సరముకాలము అవతలివారికి గడువు నిచ్చితిమి ఆనాడు 1921 సంవత్సరములో గాని, 1930 లో గాని, సత్యాగ్రహ సమరము జరిగినపుడు మనము తొందరపడుచున్నామని నిందితవాదులు, న్యాయవాదులసంఘములవారు, ఆంగ్ల విద్యాధికులు, పురవాస్తవ్యులు, పిల్లలు తలంచుచుండిరి.

గాంధీజీ నాయకత్వం

ఈ నాడు కాంగ్రెసు పోటికి వస్తున్నదా అని పరిశోధించండి. ప్రభుత్వోద్యోగుల పరీక్షించండి. ఒక్క ఓటు వ్యతిరేకముగ వచ్చునట్లయితే కాంగ్రెసు సమరమునకు దిగదు. ఇక్కడి వాతావరణము మారి పోయింది. ప్రపంచాభిప్రాయమునకు తోడు అహింసా తత్వము కూడా ఇక్కడ వాతావరణమునందు ఇమిడియుండినచో మన జయము నిశ్చయము. లక్షలకొలది జైళ్లకువెళ్లుట అనావశ్యకము. శాసనోల్లంఘన మిప్పుడు సాంకేతికము. ఒక్క గాంధీ మహాత్ముడు నాయకత్వము వహించి అహింసా సమరమునకు దిగినచో ఆపద్యోగ విషయమే చాలును. ఇట్టి సభాసూచకములు నిన్నటి అజన్‌గారి సంభాషణల్లు గోచరమగుచున్నవి. భవిష్యత్తువిషయమై ఎట్టి నిరాశయు చెందనవసరము లేదు అందుమీదట కయ్యమునకు కాలుద్రుప్పుతున్నయువకులు, ప్రసన్నవదనులై చిరునవ్వులతో కొంచెము సిగ్గుతో ఇండ్లకేగిరి. సర్వేసర్వత్రా సభలు, శాంతియతమగను జయప్రదముగను జరిగెను. ప్రజల సుముఖత్వము సభలలో నిల్లడిదైయవది. వీరు ఎల్లరును సమరమునందు పాల్గొనవలెనని మనము ఆశించుటలేదు. కావలసినది వీరి పానుభూతి ప్రజాభిప్రాయమంతయు ఏకోన్ముఖమై, కాంగ్రెసువారు జరిపెడి పోరాటమునందు ప్రజలు పానుభూతి గలవారైనచో చాలును. అంతే మనము కోరెడిది మరేదియును లేదు.

డా॥ పట్టాభి సీతారామయ్యగారు నేటి వుదయం గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి విజయవాడ మీదుగా బందరు వెళ్లిరి.

భా. కాం. వలంటీరుదళాల ఉపసంఘసభ

బొంబాయిలో 15 వ తేదినుండి జరుగుతుంది

ఆర్. ఎస్. పండిటుగారి ప్రకటన

అలహాబాదు, సెప్టెంబరు 6:—

"భారత కాంగ్రెసు వలంటీరుదళాల ఉపసంఘసభలు కూడా యీ నెల 15 వ తేదీ నుంచి బొంబాయిలో జరుగుతాయి. ఇండియా దొరతనంవారి వలంటీరుల ఆర్డినెన్సు పూజాబు దొరతనంవారి వలంటీరులు నిషేధం మొదలైన వాటిని గురించి సభవారు ఆలోచిస్తారు. గత 20 యేళ్ల నుంచి కాంగ్రెసు వలంటీరుదళాలు దేశంలో శాంతంగా పనిచేస్తూన్నాయన్న సంగతి దొరతనంవారికి కూడా బాగా తెలిసివుంది. కాంగ్రెసు లేక జాతీయ వలంటీరులందరూ అహింసానిరతులు ప్రతిరీతిపద్ధతి సైనికుల తరీతిపద్ధతికి కేవలం విలక్షణంగావుండనిన్నీ యిదిచాలదనిన్నీ సైనికుల తరీతిపద్ధతినే కాంగ్రెసువారుకూడా అవలంబించవలెననిన్నీ యిదివరకు చాలాసారులు యితరపక్షాల నాయకులు చాలమంది చెప్పివున్నారు. కాంగ్రెసువలంటీరులు ఖద్దరుదుస్తులనే ధరిస్తారు. పోలీసుభటులు, సైనికులు మొదలైనవారి యూనిఫారములకు కాంగ్రెసువలంటీరుల ఖద్దరుదుస్తులకూ లేశమైనా పోలిక లేదు. ప్రభుత్వవారి సైనికులు పోలీసుభటులు మొదలైనవారు చేసేపనులను తాము చేయవలెనని కాంగ్రెసువారెన్నడూ కోరరు. గత 20 యేళ్లలోను కాంగ్రెసు వలంటీరులు యెన్నడూ యెక్కడా యే విధమైన దౌర్జన్యమును చేసివుండలేదు. ఇప్పుడు అనగా 1939 సెప్టెంబరు 8 వ తేదీని యుద్ధమును ప్రారంభించిన తరువాతకూడా కాంగ్రెసు వలంటీరులవల్లకూడా యేవిధమైన అక్రమము జరిగివుండలేదు. ఇప్పుడు దొరతనంవారు కాంగ్రెసు వలంటీరులకుకూడా యీఆర్డినెన్సును వర్తింపజేయడాని కేవిధమైన ఆధారమును లేదు కాంగ్రెసులో వలంటీరులశాఖ ఒక ముఖ్యమైన భాగమే" అని ఆర్. ఎస్. పండిటుగారు ప్రకటించారు. (ఆ. ప్రె.)

సంయుక్త రాష్ట్రాలలో నిర్బంధసైనిక సేవాచట్టం

వాషింగటను, సెప్టెంబరు 8:—

ప్రజాప్రతినిధిసభవారు, నిర్బంధసైనికశిక్షణ చట్టములను చర్చించి ఆమోదించిరి. నిర్బంధపద్ధతిని అమలులోకి తెచ్చుటకు పూర్వము స్వచ్ఛంద పద్ధతిని 60 రోజులు అమలుజరిపి చూడవలెనని తొమిదివరకు గావించిన సూచనను సభవారు ధ్రువపరచిరి. (రూటరు)

శ్రీ ఎం.ఎన్.రాయి

అవిధేయతకు కాంగ్రెసు శిక్ష

సంజాయిషీ కోరుట

అలహాబాదు, సెప్టెంబరు 7:—

సం॥ రాష్ట్రీ కాంగ్రెసు సంఘం కార్యవర్గము వారు ఎం. ఎన్. రాయిగారికి కాంగ్రెసు కార్యవర్గ సభ్యత్వములన్నింటినుండి తొలగించుచు, నియమవిరుద్ధంగా ప్రవర్తించి, కాంగ్రెసు సంస్థను బుద్ధిపూర్వకంగా ధిక్కరించినందుకు సంజాయిషీ కోరుచు తీర్మానించిరి. అంత్య నిర్ణయం యింకను వాయిదావేసిరి.

"ఎం. ఎన్. రాయిగారు రాంఘరుకాంగ్రెసులో గావింపబడిన నిర్ణయములకు విరుద్ధంగా ప్రచారంచేయుచు, యీక్లిష్టసమయమునందు కాంగ్రెసుశక్తిని తగ్గించుటకు అనువగు కార్యములు చేయుచున్నారు గావున, కాంగ్రెసు ఎన్నికసంస్థలందు వారికిగల సభ్యత్వం తాత్కాలికంగా తొలగించుచు సంజాయిషీ తెలుపవారిని కోరిరి. రాయిగారిచర్య అవిధేయతయనియు, కాంగ్రెసుసంస్థను బుద్ధిపూర్వకంగా ధిక్కరించుటయనియు, యీసంఘమువారు ఎంచుచు, యీతీర్మానము కాంగ్రెసు మహాసభ కార్యదర్శికి పంప నిశ్చయించిరి.

శ్రీ ఎం. ఎన్. రాయిగారు కాంగ్రెసువిధానమును నిరసించుచు, కాంగ్రెసువాదులందరు అట్లుచేయ ప్రోత్సహించుచున్నందున, యీ అవిధేయతకు తగిన సంజాయిషీ తెలుపకోరగ, తానుచేసిన నేరము లేవో స్పష్టంగా పేర్కొనకోరుచు రాష్ట్రసంఘమునకు వ్రాసిరి. వారి సంపాదకత్వమున వెలువడుచున్న వారపత్రికలో తన పేరున ప్రకటించుచున్న వ్యాసములందును, వివిధ చోట్ల ఉపన్యాసములందును బ్రిటిషు ప్రభుత్వంవారికి యుద్ధమునందు ఇండియా యంతయు తోడ్పడవలెనని వీరు ప్రోత్సహించుచు, అఖిలభారత దినం ఒకటి ప్రకటించియుండిరి. ఇదంతా కాంగ్రెసు తీర్మానములకు విరుద్ధమని రాయిగారికి తెలిసియుండవలెను. తెలిసి బుద్ధిపూర్వకంగా రాయిగారు యిట్టి ప్రచారమునకు గడంగుట సహింప రానిదని, ఆ తీర్మానమునందు తెలుపబడెను.

నెహ్రూగారు అధ్యక్షులు

కార్యవర్గ సభ నేడు సాయంకాలం జరిగినది అరెస్టయినవారు తప్ప తక్కిన సభ్యులందరును హాజరయిరి మౌలానా అబుల్ కలాం ఆజాదుగారుగూడ వచ్చియుండిరి పురుషోత్తమ దాసు టాండను, పండిత గో. వ. పంతు, డా. కైలాసనాథకట్జుగార్లు వచ్చియుండిరి. అరెస్టయిన ఎస్ కె. పాటిలవారిస్థానే పండిత జవహర్‌లాలు నెహ్రూగారిని అధ్యక్షులుగను, లాలుబహదూరుశాస్త్రిగారిని కార్యదర్శిగను ఎన్నుకొనిరి.

సేవాదళం

సం॥ రాష్ట్రీక్వామి సేవాదళం, శిక్షణశిబిరములందు పని మామూలుగ జరుపుచున్నందుకు సంతసించును, అరెస్టయినవాలంటీరులను అభినందించుచు యీ సేవాదళ శిబిరం సైనికశిక్షణవంటిదికాదనియు, శాంతియతమయినదనియు, సత్యాగ్రహంచేయ నుద్దేశం లేదుగాని, దళం సామాన్యకార్యములు కొనసాగుచుండవలెననియు తీర్మానించిరి. (ఆ. ప్రె)

కీ. శే. భావయమ్మారాణిగారు

పిఠాపురం, సెప్టెంబరు 7:—

నిన్నటిరాత్రి (6-9-40) 10 గంటలకు శ్రీ పిఠాపురం మహారాజావారి ద్వితీయపుత్రికయు, శ్రీరాజా మేకా వేణుగోపాలఅప్పారావు బహద్దరు (కోటపాడు) వారి పత్నియు నగు శ్రీ భావయమ్మారాణిగారు 25 రోజులుగ సన్నిపాత జ్వరమువల్ల బాధపడి పిఠాపురమునగరునందే నిర్యాణమొంది తమ భర్తను, 8యేండ్ల కుమారుని శ్రీ రాజావారి కుటుంబమును పిఠాపురవాసులను విషాదమునుంచిరి. శ్రీ భావయమ్మారాణిగారు వీరలయెడ చాలప్రేమను చూపుచుండు వారని వాడుక.

నేడు భావయమ్మారాణిగారి నిర్యాణముచే పిఠాపురమునందలి బజారు, హైస్కూలు, ఎస్టేటు ఆఫీసులు, పంచాయతీబోర్డు, ఇతరములగు స్కూళ్లు మూయబడెను.

ఆమె లౌకిక శరీరముతో శ్మశానమునకు, పౌరప్రముఖులు, సంస్థానోద్యోగులు, సేవకులు మొదలగువారు వేయిమందివరకు వెళ్లిరి. (ప. వి.)

భీమవరము కాంగ్రెసు వాదుల వెల్లూరు జైలుకు తీసుకపోవుట

భీమవరం, సెప్టెంబరు 7:—

భీమవరం తాలూకా కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ దర్భా శ్రీరామమూర్తి, దూసల పాటి విరాట్రాజు, డి. లాజరెసగారలను నిన్న సాయంత్రము మెయిలులో రాయవెల్లూరు జైలుకు తీసుకొని వెళ్లిరి. కాంగ్రెసు వాదులు పబ్బుగు స్టేషనువద్ద శ్రీరామమూర్తి వగైరాలకు వీడ్కోలు నిచ్చిరి. (ప. వి.)

తోబ్రూజ ఆక్రమణము

ఒడంబడికలో సంతకములు చేయబడుట

బర్లిను, సెప్టెంబరు 7:—

దక్షిణ డోబ్రుజా విషయమై రుమేనియా బల్గేరియా ఒడంబడిక సంతకములు చేయబడెనని అఫీషియల్ జర్మన్ న్యూస్ ఏజన్సీకి రోమునుండి వచ్చిన వార్తవలన తెలియుచున్నది.

లండనునుండి వచ్చిన వార్తలో ఈ క్రింది విషయములు కలవు: "బల్గేరియా కొసగబడిన దేశమును బల్గేరియావారు సెప్టెంబరు 29 తారీఖున ఆక్రమింప మొదలుపెట్టెదరు. బల్గేరియావారు రుమేనియాకు 1 మిలియనులైలను అనగా ఆకేశ నాలెములను పరిహారనుగా నొసంగరు. దక్షిణడోబ్రుజానుండి 1 లక్షమంది రుమేనియావారికిని, ఉత్తరడోబ్రుజానుండి 4,5 వేల మంది బల్గేరియావారికిని కొత్తనివేశస్థలము లొసంగుటకు ఒడంబడికలో యేర్పాటు కలదు.

సోఫియా, సెప్టెంబరు 7:—

1912 సం॥రమున బల్గేరియా పరిహార్దు రొంతవరకుండెనో అంతవరకు యిపుడు రుమేనియా యిచ్చివేయుటకు బల్గేరియా రుమేనియా ఒడంబడిక సంతకమయ్యెనని ప్రధానమంత్రి ప్రొఫెసర్ ఫిలోఫ్‌గారు మధ్యాహ్న సమయమున బ్రాడ్‌కాస్టు గావించిరి. ఈ వార్త ప్రధాన నగరమున శీఘ్రముగా వ్యాపించెను. దేవాలయ ఘంటలు మ్రోగింపబడెను. ప్రజలు సంతోషముతో ప్రదర్శనములు గావించిరి. జనసమూహము రాజ నగరువద్ద చేరి బోరిస్ రాజుకు జై అని కేకలు వేసిరి.

14 వ తారీఖున పరిపాలనాధికారములు సంక్రమించును

బుఖారెస్టు, సెప్టెంబరు 7:—

డోబ్రుజా నిచ్చివేయుటకుగాను బల్గేరియా రుమేనియా దేశముల మధ్య ఒడంబడికలు నేడు మధ్యాహ్నము సంతకమయ్యెను. బల్గేరియా కొసగబడిన దేశములో బల్గేరియావారికి ఈనెల 14 తారీఖున పరిపాలనాధికారములు సంక్రమించును. సైన్యములు మాత్రము సెప్టెంబరు 20 తారీఖువరకు ప్రవేశింపవు. ఒక మిలియను లైనను నష్టపరిహారముగా రుమేనియా కిచ్చుటకు బల్గేరియావారంగీకరించిరి. (రూటరు)

లండనుపై దీర్ఘవిమానదాడి

లండను, సెప్టెంబరు 8:—

లండనుపై శత్రు విమానదాడివిరమించిపోయినట్లు ఉదయం 8 గంటలకు భద్రనాదములు గావింపబడెను. ఇంతవరకు లండను నగరముపై ఇంతసేపు విమానదాడి యెన్నడును జరిగియుండలేదు. (రూటరు)

ఖర్చేగాని ఫలితములేదు

లండను, సెప్టెంబరు 7:—

జర్మనీవారి విమానదాడులవలన ఇంగ్లండులోనికి దిగుమతులు చాలవరకు తగ్గిపోయెనని జర్మను అఫీషియల్ ఏజన్సీవారు తెలుపుచున్నారు. లివర్‌పూలులేవు నాశనమయ్యెననిగూడ వారు చెప్పుచున్నారు. కాని ఈవార్తలు సత్యములు కావు. దేశములో కావలసినంత ఆహారమున్నది దిగుమతులు యథాప్రకారము వచ్చుచున్నవి లివర్‌పూలులేవుకు కొద్దినష్టముమాత్రమే కలిగెను. నాజీలు లివర్‌పూలుపై అనేక సార్లు వచ్చి నాశము చేయ ప్రయత్నించినను ఫలితము చాలకున్నవ హిట్లరు ప్రయత్నమువలన ఖర్చేతప్ప వేరుఫలితము లేదని ఇండోనేషనల్ న్యూస్ సర్వీసు విలేఖరి తెలుపుచున్నాడు. లండనుప్రజలు విమానదాడులకు అలవాటైపోయినారు. వారు చాలధైర్యముగాను శాంతముగాను వున్నారు. విదేశీయులకు ఆంగ్ల ప్రజల శాంతము ఆశ్చర్యము కలిగించుచున్నది. ఆంగ్లదేశములోనికి ప్రవేశింపకముందే జర్మను విమానములను ఆంగ్లవిమానములు అడ్డగించుచున్నవి. వచ్చి వానిని యితరదళములు పారద్రోలుచున్నవి. ఈగొత్తిపద్ధతులు ఫలవంతమైనవి

మాడభూషి వెంకటాచారిగారి అరెస్టు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, సెప్టెంబరు 6 —

నిన్నటిదినం గుంటూరు తాలూకా, దొండపాడుగ్రామంలో యన్. నాగేశ్వరరావుగారి ఇంట్లో శ్రీ మాడభూషి వెంకటాచారిగారు అరెస్టుకాబడి, సాయంత్రం గుంటూరు టవును పోలీసుస్టేషనుకు తీసికొని రాబడిరి

శ్రీ వెంకటాచారిగారిని ఇండియా సంరక్షణ చట్టముక్రింది గుంటూరుపట్టణమువిడిచి పోవలదని గుంటూరు జిల్లా మేజస్ట్రేటుగారు ఉత్తర్వు చేసిరి. ఈ ఉత్తర్వులు ఉల్లంఘించి తాము యెక్కడికో వెళ్లిపోయినట్లు తెలియుచున్నది.

దొండపాడు గ్రామంలోనున్న సంగతి తెలిసి గుంటూరు టవుసుస్టేషనుపోలీసు ఆఫీసర్లయిన సి. వాసుదేవరెడ్డి, కె. వి. ఆర్. పట్నాయిక్‌గారును, స్పెషల్ బ్రాంచి సబ్ ఇన్‌స్పెక్టరయిన వి. శ్రీనివాసరావుగారును నిన్న ఉదయం అనుటపువెళ్లి యన్. నాగేశ్వరరావుగారి ఇల్లుముట్టడించి వెంకటాచారిగారిని అరెస్టుచేసి తీసుకొని వచ్చిరి.

కలెక్టరుగారి ఉత్తర్వులను ఉల్లంఘించినందులకు శ్రీ వెంకటాచారిగారిమీద త్వరలో కేసు పెట్టెదరని తెలియవచ్చుచున్నది. శ్రీ వెంకటాచారిగారు కాంగ్రెసు సోషలిస్టుపార్టీ సభ్యులు.

హంగేరివారు రుమేనియా ప్రవేశించిరి

ప్రజలకు సైనికాధికారి సందేశము

బొంబాయి, సెప్టెంబరు 5:—

హంగేరియన్ టెలిగ్రాఫు బ్యూరోనుండి బొంబాయియందలి హంగేరియను కాన్సులుకు వచ్చిన కేబిలువార్తలో నిట్లున్నది.

గురువారము ఉదయము హంగేరీ సైనికులు పరిహార్దుదాటి వియన్నా నిర్ణయమువలన హంగేరీ కొసగబడిన దేశములో మొదట పెక్షను ఆక్రమించిరి. వియన్నా ఎవార్డుక్రింద రుమేనియాకు బ్రేయినాన్ ఒడంబడిక తరువాత యిచ్చివేయబడిన దేశములో దాదాపు సగభాగము ఈఒడంబడికవలన హంగేరీకి సంక్రమించును. ఈ దేశము విస్తీర్ణము 44 వేల చదరపు కిలామీటర్లు. వీరిలో 100 కి 48 మంది మాజియార్లు, 42 మంది రుమేనియావారు, తక్కినవారు యితరులు కలరు. వియన్నా నిర్ణయముతరువాత రుమేనియాలో 6 లక్షల యాజియార్లు కలరు. సైనికులు ప్రవేశించినప్పుడు రిజంటు, ప్రభుత్వమువారు నుండిని ప్రజలు వారిని ఉత్సాహపూర్వకముగా ఆహ్వానించిరి.

రీజంటు ప్రకటన

రీజంటువేసిన ఒకప్రకటన యిట్లున్నది:—

22 సంవత్సరములనుండి అస్వతంత్రస్థితిలోనున్నమా జియాను ట్రాన్సిల్వేనియను సోదరులను మేము స్వతంత్రులనుగా చేయుచున్నాము. మాయెడల భక్తికల మైనారిటీలయెడల మేముప్రేమ ప్రకటించుచున్నాము."

పార్లమెంటు

పార్లమెంటు ప్రత్యేకసమావేశములో ప్రధాని కౌంటు టెలికీగారు వియన్నా నిర్ణయముయొక్క ప్రాముఖ్యమును వివరించిరి. హంగేరీ బలీయమగు దేశమయ్యెనని విదేశాంగమంత్రి చెప్పెను. కొప్పు అన్యాయము తొలగింపబడిన తరువాత హంగేరీ రుమేనియాతో మిత్రభావమున నుండ సిద్ధముగా నున్నది. కావున రుమేనియా మైనారిటీలయెడల తాము ఉదారముగా ప్రవర్తింతురు.

22 సంవత్సరములైన తరువాత అన్యాయము తొలగింపబడెననియు, ఇకమీద హంగేరీ, రుమేనియాలకు అనుకూలభావ మేర్పడవలసవనియు ప్రతికలు వ్రాయుచు హంగేరికి యిచ్చివేయబడిన దేశమును హంగేరీవారు ఈ నెల 5 వ తారీఖున ఆక్రమింప నారంభించి 13 తారీఖువరకు ఆక్రమించుచుందురు.

ఇండియామంత్రి కాంగ్రెసుమీద కత్తితీసాడు

బొంబాయిలో మున్షి ప్రకటన

బొంబాయి, సెప్టెంబరు 6:—

"భారత దేశీయులకున్ను, బ్రిటను దేశీయులకున్ను స్థిరమైనసఖ్య మేర్పడవలెను. భారతీయులు మనఃపూర్వకంగా యుద్ధంలో బ్రిటిషువారికి సహాయం చెయ్యవలెను. అని నేను మనఃపూర్వకంగా కోరుతున్నాను. కాని దొరతనంవారు కాంగ్రెసువారి కోరికలను తిరస్కరించినందున నేనునొన్నట్లు యిప్పట్లో జరిగేటట్లు కనపడుటలేదు. భారతీయులపట్ల నిష్కపటమైన స్నేహభావమును వెల్లడించడానికి బ్రిటిషువారంగీకరించలేదు. ఇండియాలో యింకా చాలా సంవత్సరాలకు తామే నిరంకుశాధికారులుగావుండి లాభమును పొందుతూ వుండవలెనే యిప్పటికూడా బ్రిటిషువారు కోరుచున్నారు వారికి సామ్రాజ్యకాంక్ష యింకా తొలగలేదు. భారతీయులు పూర్ణ స్వరాజ్యమును తప్ప మరిదేనిని కూడా అంగీకరించరు. ఇండియాకు అధినివేశ స్వపరిపాలనం యిస్తామనైన నిర్ధారణగా దొరతనంవారెప్పుడయినా యెక్కడనయినా చెప్పారా? దానికి నిదర్శనంగా యేపనినైనా చేశారా? సెంటరులో జాతీయప్రభుత్వమును యేర్పరచడానికి కూడా దొరతనంవారంగీకరించలేదు. దేశంలో జాతీయవాదులనందరినీ అరెస్టు చేస్తున్నారు. కఠిన శాసనాలను యింకా తీవ్రంగా ప్రయోగించడానికి కూడా సిద్ధంగా వున్నారు. ఇండియా మంత్రి నిస్సంశయంగా కాంగ్రెసు మీద కత్తి దూశాడు. కాని ఇది కాంగ్రెసువారికి కొత్త సంగతికాదు. ఇదివరకు చాలాసారులు చాలామంది బ్రిటిషు రాజకీయ నాయకులు ఈలాగే చేశారు తరువాత దాని ఫలితం కూడా అమెరికారికి త్వరలోనే బోధపడుతుంది. అని ఈనాళ యువజనులు జరిపిన గణపతి వుత్సవాల సభలో కే. యం. మున్షీగారు ఉపన్యసించారు

శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు

బందరు, సెప్టెంబరు :—

ఆంధ్రరాష్ట్రకాంగ్రె

శ్రీ చిట్టా సుందరరామయ్యగారు

షష్టిపూర్తి మహోత్సవము

(స్వకీయవిలేఖరి)

బందరు, సెప్టెంబరు 4:— బృందావనపురవాస్తవ్యులును, పౌరులచే భీష్మాచార్యులని చెప్పకొనబడినట్టియు, బందరు న్యాయవాదవృత్తి వంతులును బ్రహ్మశ్రీ చిట్టా సుందరరామయ్యపంతులు, బి. ఏ. బి. యల్. గారికి 60 వ జన్మదినసందర్భమున పౌరుల తరపున మచిలీపట్నం ఎదినియంవారు నిన్న సాయంకాలము షష్టిపూర్తి మహోత్సవము జరుపుటకుగాను గొప్పసభ పురమందిరమున రావు బహద్దూర్ శ్రీ శెడింబి హనుమంతరావుపంతులు గారి అధ్యక్షతను జరుపబడెను.

సభ ప్రార్థనతో ప్రారంభింపబడెను. ఎథీనియం తరపున శ్రీ సుందరరామయ్యపంతులు గారికి అభినందన పత్రమును శ్రీ మద్దూరి శేషాచలం పంతులుగారును బందరు ఆంధ్రజాతీయ కళాశాలవారి తరపున కళాశాల ప్రిన్సిపాలు గారైన శ్రీ కొటూరి వెంకటేశ్వరరావుగారును అభినందనపత్రము నిచ్చిరి.

శ్రీయుతులు మదునూరి వీరభద్రయ్యపంతులు గారు, కాశీనాథుని పూర్ణ మల్లికార్జునుడుగారు, వావిలాల అప్పయ్యశాస్త్రిగారు, ప్రపంచి వెంకటనారాయణగారు, నాదెళ్ల దక్షిణామూర్తి శాస్త్రిగారు, వాగ్దేయకారక వారిభాగభూషణం గారు, రాళ్లపల్లి వెంకట సీతారామశాస్త్రి గార్లు శ్రీ సుందరరామయ్య పంతులుగార్ని గురించి వారి గుణగణముల గురించి ఉపన్యసించుచూ, శ్రీ సుందరరామయ్యగారిలో శీలము మూర్తీభవించినదనియు, భీష్మాచార్యులని చెప్పతగినవారనియు, శ్రీరామకృష్ణ పరమహంసతో పోల్చతగినవారనియు అజాతశత్రువనియు గొప్ప మేధాశక్తి వంతులనియు, సత్యశీలురనియు, సర్వసద్గుణములు గలిగి సచ్చరిత్రగలవారును శుకమహర్షియని చెప్పకొనబడినవారనియు చెప్పిరి. శ్రీ భావరాజు నరసింహారావుగారు మాట్లాడుచూ, పౌరులు శ్రీ సుందరరామయ్యగారికి నిన్నటి రోజున జరిపిన మహోత్సవముతో ఊరుకొనక, పురమందిరమున వారి ఛాయాపటమును ఆలంకరింపచేయవలెనని పౌరులను కోరెను.

శ్రీ సుందరరామయ్యపంతులుగారు సమాధానము చెప్పుచూ పౌరులు తమకుచేసిన గౌరవమునకు కృతజ్ఞతావందనము లర్పించి, తమకు 2-9-40 తేదీ 60 వ జన్మదినమని ఎవరికిని తెలియకుండ యుండవలెనని ప్రయత్నించినను పౌరులు తలపని తలంపుగా 3-9-40 తేదీ తెల్లవారుజామున షష్టిపూర్తి మహోత్సవము చేయుటకు ప్రయత్నములన్ని జరిపి తమఆశయములకు వ్యతిరేకముగా యిట్టి గౌరవ ప్రదర్శనసభను, జరిపిరనియు నుడివిరి.

అధ్యక్షులు సభను పూర్తిచేయుచూ శ్రీసుందరరామయ్యగారి జీవితము నిరాడంబరముతో కూడినదనియు ఈరోజు వక్తలు చెప్పిన సకల గుణములుగల వారగుటచే, పౌరులు శ్రీ సుందరరామయ్యగారి జీవితమును, గుణగణములను ఆదర్శముగా తీసుకొనవలెనని హెచ్చరించిరి. ఎథీనియంవారు శ్రీ సుందరరామయ్య పంతులుగారికి విలువగల ఖద్దరు వస్త్రముల నిచ్చిరి. సభ్యులందరకును చందన తాంబూలాది సత్కారములు జరిగిన తర్వాత సభ ముగిసెను.

* * *

అభినందనపత్రము

ఈ ఉత్సవము సందర్భమున మచిలీపట్నం అథీనియం సభ్యులు శ్రీపంతులుగారికి ఈక్రింది అభినందనపత్రము సమర్పించిరి:—

మహాశయా!

బృందావనపురమున జన్మించి, పురోభివృద్ధికై పెక్కువిధముల పాటుబడిన మీకు— మీ షష్టిపూర్తి మహోత్సవ సందర్భమున మా హృదయపూర్వక అభినందనముల నర్పించుచున్నాము.

ఆంధ్రదేశమందు అగ్రశ్రేణికి దెందిన దేశసేవకులలో మీరు సుప్రసిద్ధులనిన అతిశయోక్తి కాదు! 'జన్మభూమి' 'కృష్ణాపత్రిక' 'యెడ్యుకేషనల్ ఇండియా' మున్నగు పత్రికలు ప్రచురించిన తమ వ్యాసములందు క్లిష్ట రాజకీయ, ఆర్థిక, సాంఘిక, మత, విద్యాది విషయములపై తమరు వెలిబుచ్చిన మునిశిత అభిప్రాయములు అఖిల ఆంధ్ర, భారతీయ జాతీయవికాసమునకు అమూల్యములైనవనుట సర్వజనాంగీకారమే!

విద్వన్నిధీ!

ప్రస్తుతము ఆంధ్రమహాసభ స్థాయిసంఘాధ్యక్షులుగను, విజ్ఞానపరిషత్ దధ్యక్షులుగను, పత్రికా విలేఖరుల సంఘాధ్యక్షులుగను, ఆంధ్రజాతీయ విద్యాపరిషత్కార్యదర్శిగను, మా "ఎథీనియమ్" అధిశేషులగను మీరు చేయుచున్న సేవయును, లోగడ హిందూకళాశాలాది విద్యాసంస్థల పాలకవర్గములలో సభ్యులగను, తాలూకాబోర్డు, పురపాలక సంఘసభ్యులగను తాము చేసిన అమూల్య సేవాజాలపు కాంతిదీప్తికలు ఆంధ్రావని యంతట వెల్లివిరియుచున్నవి. ఇది యది యనే లేల? తాము సాధుసత్వోపాసకులుగను, వేదాంత వేద్యులుగను, సంఘసేవకులుగను సల్పిన అకుంఠితసేవ అనన్యసామాన్యమై యొప్పినది

నిరాడంబరమూర్తీ!

విజ్ఞానసర్వస్వమును మించిన మీ పాండితీగరిమ, విమర్శనాపటిమను మించిన మీ రచనా నైపుణి, చదువరుల నచ్చెరువొందించు మీ జ్ఞాపకశక్తి, మహనీయుల మన్ననలనందిన మీ అపారమేధాశక్తి గురించి ఉద్గ్రంథించుట చర్వితచర్వణము.

తమ న్యాయనిరతి, సత్పక్షానురక్తి యింకను వెలయుటకు దయామయుడగు పరేశ్వరుడు తమకు సకలాయురారోగ్యైశ్వర్యము లొసగి బ్రోవుగావుత మని పురజనులందరి తరపున ప్రార్థించుచున్నాము.

రైతుకూలీ రాజ్యమే స్వరాజ్యం

భారతీదేవిగారి ప్రచారం

శ్రీకాకుళం, సెప్టెంబరు 5 — ఉత్తర విశాఖజిల్లాలో అఖిలభారత కిసాన్ సభా కార్యదర్శి ఆంధ్రరాష్ట్ర రైతు సంఘాధ్యక్షులైన శ్రీమతి భారతీదేవిగారు, మందసా రక్షణ సంఘ కార్యదర్శి డి. యస్. వల్లభరావు, అల్లూరి అప్పారావుగార్లతో జిల్లా కాంగ్రెసువారి ఆహ్వానమై సంచారమును 25 ఆగస్టునుండి ఈనెల 2 తేదీ వరకు సాగించిరి.

30 తేదీని గొప్పిలివద్ద పర్లాకిమిడి, టెక్కలి, మందసా ఏజన్సీ రైతుల సభలో ఉపన్యాసమెసంగిరి. 31 తేదీన రాజపురం, సోంపేట బారువ ప్రాంతములలో సంచారముచేసిరి 1 తేదీని మందసా ప్రాంతములలో సంచారముచేసిరి. ప్రతి స్థలములోను వేలకొలది రైతాంగము మేళతాళములతో ఎదురేగి ఊరేగింపులు, సభలు ఇచ్ఛాపురం, రాజపురం, సోంపేట, బారువ మొదలగు గ్రామములలో జరిగెను.

యుద్ధము జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు భారతదేశ రాజకీయములు, కాంగ్రెసు మహాసభ నిర్ణయములు, ప్రభుత్వం పట్టుదల నానాటికి హెచ్చుగుండే నిర్బంధ విధానము మున్నగు అనేక విషయములున్న ఘోరమైన మందసాకొల్పుల దురంతాలు 42 గురు ముద్దాయిల పైనున్న కేసు రక్షణ సంఘములవారి కార్యక్రమములగూర్చి మాట్లాడిరి.

కాంగ్రెసు రైతుసంఘాల ఆదర్శముగూర్చి యు, పాలకా సబ్బులుగా కాంగ్రెసులో రైతులు కార్మికులు విరివిగా చేరవలెననియు హెచ్చరించెను.

పై సభలలో అన్నిటియందును, మందసా కొల్పులకుగురియైన వీరులను, వీరవనితలను, ముద్దాయిలను, అభినందిస్తూ, కొల్పులకు పశాస కిసాన్ సభలు రైతుద్యమ మూర్పురుషులు శ్రీ ఆచార్యరంగా మరికొందరు నాయకుల ఉపన్యాసములు కారణమంటూ ప్రకటించి ఆచార్యరంగా, రామలింగయ్యగార్ల పైకేసు పెట్టి ఆచార్యరంగాగారిని 4 మాసాలు ఆదేశము శిక్ష చెప్పినందుకు తమ నాయకులు గొప్పలచ్చన్నగారిని యింటర్వ్యు చేసినందుకు ప్రభుత్వ చర్యలను గర్హించుచూ వెంటనే నాయకులను విడుదల చేయాలని కోరిరి. వైస్రాయి ప్రకటనకు అసమ్మతి, యిటీవల వైస్రాయి, ఇండియా మంత్రిగార్ల ప్రకటనను తీవ్రముగా నిరసించుచూ బ్రిటను ప్రభుత్వము స్వాతంత్ర్యాన్ని భారతీయులకివ్వకుండా కాలహరణము చేస్తోంది గనుక కాంగ్రెసు భారత జాతీయ స్వాతంత్ర్య సంపాదనకై వెంటనే పోరాటము ప్రారంభింపవలెనని హెచ్చరించిరి.

సత్వర సంపూర్ణ స్వాతంత్ర్య సంపాదనమే గాక రైతుకూలీ రాజ్యస్థాపనయే రైతుల ఆదర్శమని ప్రకటించుచూ తీర్మానించిరి.

(స్వ. వి.)

బనగానిపల్లె సంస్థానం

కర్నూలు, సెప్టెంబరు 4:— బెంగళూరులో స్కూళ్లు యిన్‌స్పెక్టరుగా పని చేయుచున్న తాంసర్ దొరగారు సంస్థాన విద్యాసలహాదారుగా నియమింపబడిరి. సంస్థానములో స్కూళ్లు బాగుపరుచు యేర్పాటుల నిమిత్తం వారు సంస్థానమునకు వచ్చియుండి స్వయముగా పరీక్ష చేసిరి. వారిసలహా యింకను వెలువడలేదు.

బనగానిపల్లె పట్టణ అభివృద్ధిపద్ధతి ప్రకారము రోడ్లు వెడల్పుచేయుట, మనుష్యులు నడుచుటకు రోడ్లయిరుప్రక్కల కాలిబాటవేయుట, పట్టణ ముఖ్యప్రాంతములలో కోటలువేయుట మొదలగు పనులు యిప్పుడు పూర్తియగుచున్నది

సంస్థానమువారు నిర్మింపదలచిన ఆస్పత్రికిగాను ప్రజలనుండి రూ. 15,182/- విరాళము వసూలు చెయబడినది. ఆస్పత్రి కట్టుటకు రూ. 57,000/- కావలయునని అంచనా వేయబడినది. పని త్వరలో ప్రారంభింపబోవుచున్నారు.

పశువైద్య చికిత్స ఆస్పత్రికిగాను సంస్థానము వారు రూ. 10,000/- మంజూరు చేసియున్నారు. భవననిర్మాణపనులు ప్రారంభమైనవి.

బనగానిపల్లె సంస్థాన పోలీసు యిన్‌స్పెక్టర్లకు, సబ్ యిన్‌స్పెక్టర్లు, హెడ్ కాన్‌స్టేబిల్సు, కాన్‌స్టేబిల్సుకుగాను నిర్మింపబడుచున్న కట్టడముల పని ప్రారంభమయ్యెను. యిందుకుగాను రూ. 58000/- ఖర్చు చేయుటకు ప్రత్యేకింపబడినది.

బనగానిపల్లె సంస్థాన నవాబుయొక్క జన్మదిన సందర్భమున ఆగస్టు 31 తేదీ నాడు సంస్థానము సెలవుదినముగా పరిగణింపబడి ఆఫీసులు, కోర్టులు, పాఠశాలలు మూయబడినవి. (స్వ.వి.)

ఆంధ్రదేశవార్తలు

మదనపల్లి

సెప్టెంబరు 5:— మదనపల్లి తాలూకాకొత్తపల్లి అను గ్రామములో అమెరికన్ ఆర్కాట్ క్రైస్తవ మిషనరీలచే నడుపబడుచున్న గ్రామపునర్నిర్మాణ కేంద్రము అభివృద్ధిని గూర్చి పరిశీలించి నిర్మాణ కార్యక్రమము ఏర్పాటు చేయు నుద్దేశముతో కిందటివారం మొక్క సమావేశము రెవ. ఆర్. జి. కోర్టులింగ్ గారి అధ్యక్షతను జరిగెను గ్రామపునర్నిర్మాణమునం దభిమానము గలవారును, ప్రభుత్వోద్యోగులు చాలమంది మాట్లాడిరి.

మధ్యాహ్నమందు కేంద్రమున బట్టలుతుట, బట్టలునేయుట, కంబర్లు తయారుచేయుట, మొదలగునవి ప్రదర్శనము గావించిరి

మదనపల్లి రెడ్‌క్రాస్ సంఘము వారు 2 వ తేదీ సాయంకాలము, సబ్ కలెక్టరుగారి బంగళాలో ప్రొఫెసర్ ఇ. ఎన్. సుబ్రహ్మణ్యం గారి అధ్యక్షతను సమావేశమై నూతన కార్యనిర్వాహక వర్గము నెన్నుకొనిరి.

అధ్యక్షుడు-ఎం. శేషాద్రి, ఐ. సి. యస్, (సబ్ కలెక్టరు)

ఉపాధ్యక్షుడు-ఆర్. యం. కాట్టన్ (శానిటోరియం)

కార్యదర్శి, కోశాధికారి-వి. యస్. నరేశ అయ్యర్, మెంబర్ల సంఖ్య హెచ్చింపవలెనని తీర్మానించిరి. (స్వ. వి)

బరంపురం

సెప్టెంబరు 4:— నిన్నటిదినము ఉదయము 10-30 గంటలకు సర్. జాన్ ఆస్టిన్ హబ్బక్, కె. సి. ఎస్. ఐ., ఐ. సి. ఎస్. ఒరిస్సా గవర్నరు దంపతులు లాంగ్రామములో కుష్ఠురోగులకై నిర్మించిన ఆశ్రమము దర్శించిరి.

ఈ సందర్భమున ఆశ్రమమునిమిత్తం కొంత భూమిని కొని ఫలసాయము చేయించుటకై శ్రీ వైశ్యరాజు కాశీ విశ్వనాథంరాజు గారు, వైశ్యరాజు సూరయ్యరాజుగారు చెరి ఒక వంద రూపాయలు విరాళ మొసంగిరి కుష్ఠురోగుల నివాసమునకై వార్డును కట్టించుటకు శ్రీ ఎ. ఎస్. ఎన్ మూర్తిగారు రు 800 లున్ను, ఆర్. వి. రమణమూర్తిగారు రు 100 లున్ను, మండా అప్పారావు, దామోదరసాహూ గార్లు చెరి ఒక వంద రూపాయిలున్ను విరాళ మొసంగిరి.

బరంపురం ఆంధ్రలౌన్ కాంగ్రెస్ కమిటీ వారు యిటీవల శ్రీ ఎల్లాయిపన్నయ్యగారి అధ్యక్షతక్రింద సమావేశమై జరుగనైయున్న మునిసిపల్ ఎన్నికలకు అభ్యర్థులను నిలబెట్టుటకై తీర్మానించిరి ఈ పని నిర్వహించుటకు శ్రీయుతులు వై. పన్నయ్య, బి. వి. ఎస్. సత్యనారాయణ, పి. ఎల్. నరసింహారావు గార్లు ఒక సబ్ కమిటీగా ఏర్పాటుకాబడిరి అభ్యర్థులుగా నిలవబడనెంచినవారు శ్రీ పి. ఎల్. ఎస్. రావు (కార్యదర్శి) గారి పేర 15 వ తేదీలోగా అప్లికేషన్లుపెట్టుకోవలెనని కూడా తీర్మానించిరి.

ఛత్రపురంలోను, ఆ తాలూకాలోని కొన్ని గ్రామములందును కలరా బాగా వ్యాపించినట్లు తెలియుచున్నది అనేక చావులు, కలరా తగిలినట్లు రిపోర్టులు ప్రతినిత్యము వచ్చుచున్నవి.

2 వ తేదీని గవర్నమెంటు పైర్‌సింగుస్కూలు హాలులో హేస్ ఎక్సలెన్సీ సర్ జాన్ ఆస్టిన్ హబ్బక్ కె. సి. ఎస్. ఐ., ఐ. సి. ఎస్ ఒరిస్సా గవర్నరుగారు గంజాంజిల్లా యుద్ధకమిటీ తరపున ఉపన్యాసము గావించిరి.

ఇంగ్లీషులోని గవర్నరుగారి ఉపన్యాసము శ్రీ కల్లికోటరాజావారు ఒరియాలోనికి మార్చి చెప్పిరి. (స్వ వి.)

బెజవాడ

సెప్టెంబరు 4:— నిన్న సాయంత్రం 5 గంటలకు 5-30 గంటలకు జరుగవలసిన రెండు అత్యవసర మీటింగులు కోరలేనందున ఆపివేయబడెను.

* * *

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసుకమిటీల ఎన్నికలను గురించిన తగాదాలలో రాష్ట్రసంఘము వారు అన్ని ఎన్నికల గురించిన తగాదాలలో రాష్ట్ర సంఘమువారు అన్ని ఎన్నికలు రద్దు పర్చుచూ శ్రీబసవరాజు శ్రీరంగనాయకులుగారిని స్పెషలాఫీసరుగా ఏర్పరిచినందున వారు వచ్చి గ్రామపంచాయితీ తీసుకుని అఖిలభారత కాంగ్రెసు సంఘమువారు అక్టోబరు ఆఖరువరకు సభ్యులను చేర్చుకొలము పాడిగించినారు కొలవిస్తీర్ణము విషయమై ఆలోచిస్తూ జాగుచేయక తక్షణం కాంగ్రెసువారందరు మెంబర్లను ఎక్కువగా చేర్పించవలెనని, మెంబర్షిప్పు పుస్తకాలు పునరుద్ధరణ పుస్తకాలు తమ ఆఫీసునందును తాలూకా కాంగ్రెసుసంఘ ఆఫీసులందును దొరుకునని ప్రకటించుచున్నారు.

* * *

మునిసిపల్ ఎంప్లాయీసు ఎసోసియేషను వారి కార్యవర్గమువారు సమావేశమై డిశంబరులో రాష్ట్ర మునిసిపల్ ఎంప్లాయీసు ఎసోసియేషను వారు జరుపబోవు సభను బెజవాడకు పిలిచినందులకుగాను ఈసంఘ పుపాధ్యక్షులగు బి. సుబ్బారావుపంతులుగారినిన్ని పి విశ్వనాథశాస్త్రిగారిని అభినందించుచూ డిశంబరులో కొన్నిరెన్లు జరుపవలెనని తీర్మానించిరి. మరియు ఈసంఘభవనమునకు గాను మునిసిపాలిటీవారిని అయిగుపందలహంపాయాలు ఇవ్వమని కోరిరి. మిగతాడబ్బు గనులు చేయుటకుగాను మునిసిపల్ కమిషనరు, ఛైర్మనీయత, కౌన్సిలు ఆఫీసరు మొదలుగాగల 15 మంది సభ్యులుగల కమిటీని నియమించిరి. (స్వ వి)

హైదరాబాదు

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు

సెప్టెంబరు 5:— గత వారములో జరిగిన అల్లరుల విచారించుటకొరకు నిజాం ప్రభుత్వ కార్యనిర్వాహకవర్గ సభ్యులైన సర్ టి టెలూ స్కారు, నవాబు మొహిదియార్జంగు సయ్యద్ అబ్దుల్ అజీజుగార్లు సభ్యులుగా నొక విచారణ సంఘము మహోఘనత వహించిన నిజాము ప్రభువుగారిచే నియమింపబడినట్లు తెలియుచున్నది.

మరల ఉత్తరువు లొసంగబడువరకు విశ్వవిద్యాలయములో పాఠములు చెప్పుట ఆపవలసినదిగ కూడ నిజాం ప్రభువుగారు ఉత్తరువు లొసంగినట్లు తెలియుచున్నది.

విశ్వవిద్యాలయ ప్రాత విద్యార్థులు

ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాతవిద్యార్థుల సమావేశము యీమధ్య జరిగినది. దానికి నవాబు మొహిదీయార్జంగుగారు హాజరైనవిద్యార్థులకును రైల్వేవారికి నీమధ్య జరిగిన సంఘర్షణవిషయమై నిజాం-ప్రభుత్వమువారిచే గావింపబడిన ప్రకటన తప్పులతడిక అనియు, ప్రభుత్వమువారు ఆ ప్రకటనను ఉపసంహరించుకోవలెననియు ఒకతీర్మానము గావించిరి. ఆసమావేశములోనే ప్రభుత్వకార్యనిర్వాహకవర్గసభ్యులు అల్లరుల విచారించుటకు నియమింపబడిన విచారణసంఘములో నొక సభ్యుడగు నవాబు మొహిదీయార్జంగుగారు ప్రాత విద్యార్థిసంఘములో గౌరవసభ్యులుగా జేరి

హైదరాబాదు భూమితనఖా బ్యాంకు

మేరు ఒక్కొకటికి రు 25/- చొప్పున 80 వేల మేర్లుగ విభజింపబడిన రు 25 లక్షల మూలధనముగా భూమితనఖా బ్యాంకును ఏర్పాటు చేయుటకు మహోఘనత వహించిన నిజాంగారు అనుజ్ఞ యిచ్చినట్లు ప్రభుత్వప్రకటనశాఖవారు ప్రకటించిరి. ప్రస్తుతం యీ బ్యాంకు హైదరాబాదు నగరములో నేర్పరుపబడి పని ప్రారంభించును తరువాతి జిల్లాలలోకూడ శాఖలు ఏర్పరుపబడును. బ్యాంకు ఒక రిజిస్ట్రారు ఆధికారములో ఉండును. అతనికి సలహానిచ్చుటకు ఒక సలహాసంఘముకూడ ఏర్పరుపబడును. రైతులకు వారిభూమి కుదువపెట్టుకొని చవుకవడ్డీమీద దీర్ఘ వాయిదాల మీద తీర్చుకొనునట్లు అప్పులు సంగబడును. కాని అప్పులకోరు రైతులుగూడ బ్యాంకులలో వాటాదార్లు కావలెను.

ప్రార్థనదినము

సెప్టెంబరు 8 వ తారీఖున ఆదివారమునాడు బ్రిటిషు విజయమునకై ప్రజలెల్లరూ ప్రార్థనలు గావింపవలసినదిగా వైస్రాయిగారు గావించిన విజ్ఞప్తి ననుసరించి ఆనాడు హైదరాబాదునగరములోని మక్కామసీదునందు ప్రార్థనలు జరుపుటకు ఏర్పాటు గావింపవలెననియు, తాను కూడ నందు పాల్గొందుననియు మహోఘనత వహించిన నిజాంప్రభువుగారు ఫర్మాను (ఉత్తరువు) దయచేసిరి. (స్వ. వి.)

అదవాని

సెప్టెంబరు 5:— ఈ ఊరిలో ప్లేగుబాధతో బాటు ఊరి చెలుపల గాడిద పులిబాధ యెక్కువగ నున్నది. ఈగాడిద పులులను కన్నడభాషలో "కత్తెనొఅక"లని యందురు.

జనులకు ప్లేగుదగులుట చాలమట్టుకు నిలిచిపోయినది. యిప్పుడిప్పుడు భయము తీరుచున్నది హైస్కూలు మూయవలెనని యుండిరిగాని, యిక మూయవలసిన పనిలేదని తీర్మానించినట్లు తెలియుచున్నది.

రెండు మూడు దినములుగా యెండలు బాగా కాయుచున్నవి. ఎలుకలు పడుటకూడ కొంచెము తగ్గినది.

కాంగ్రెసుప్రచారకులైన శ్రీయుత కం॥ వెం॥ సోమయాజులుగారు బళ్లారిజిల్లా ఆలూరుసంగును, ఆలూరుతాలూకాయందు గ్రామములయందు గాంధీమహాత్ముని యొక్క అహింసాతత్వమును గూర్చి ప్రచారముచేయుచు, చేనిలో పండిన ప్రత్తిదెచ్చి దూదిని చేయుటను, దానిని ఏకులగమార్చి వాటి నిరాట్నము ద్వారా ఉపయోగించి దారము తీయుట ఎట్లో దానినూలమున ప్రజలకుగలుగులాభము ఎటువంటిదో ప్రాక్టికల్‌గా చూపుచు తానుచేతిలో రాట్నము ధరించి దారము తీయుచు జాతీయగీతముల బాడుచు అహింసా తత్వము జనులకుపదేశించుచు ప్రచారము గావించుచు తాలూకాయందు పర్యటనము గావించుచున్నారు.

నేదొట్టి శరభన్నగారు (వీరశైవులలో ఘనులు) నిన్నరాత్రి 8 గంటలవేళ తన అంగడిని మూసికొని ఊరిచెలుపల తవబంగాసు వరుచుండగా మార్గమధ్యమున ఉన్నట్టుండి సుండె ఆగుటచే ఆచటనే ప్రాణములు పోయెను వీరవయస్సు 38 మాత్రమే.

అదవాని యుద్ధ ప్రచారక సంఘమువారు మొన్నటి దినం రయిమ్మగనూరుగ్రామమున తెలుగుబాషలోనుండు సాహెబ్ బి. ఎ. గారి ఆగ్రహనాధ్యక్షమున సభజరిగెను ప్రస్తుతయుద్ధపరిస్థితిని గూర్చి వి. రామయ్యగారును, వారి సతీమణియును, తహసీల్‌దార్ డిప్టి తహసీల్‌దారు, సబ్ రిజిస్ట్రారు మొదలగువారు ఉపన్యసించిరి. సభకు దాదాపు రెండు వేలకుపైగా జనులయుండిరి. (స్వ వి.)

అనంతపురం

సెప్టెంబరు 4:— గిరిజన సంఘములో పోస్ట్(విడాకులు)సద్ధతి ఏర్పాటుచేయునట్టిపాసము అవసరమను విషయమును గూర్చి. కాలేజి పార్లమెంటులో మొన్న సాయంకాలము దీర్ఘముగా చర్చింపబడి ప్రాపోషన్ అధిక సంఖ్యచే త్రోసివేయబడెను చర్చలో విద్యార్థులేగాక అధ్యాపకులును, పురప్రముఖులును కొంతమంది పాల్గొనిరి శ్రీమతి యతిరాజమ్మగారు స్పీకరుగా నుండిరి

వైస్రాయి ప్రకటన కసమ్మతి

వైస్రాయి, అమెరికాగారల ప్రకటనలకు అసమ్మతి తెలుపుటకు ఆదివారమునాడు తిరమల గ్రామములో జిల్లాబోర్డు ఉపాధ్యక్షుడగు శ్రీ జి. వెంకటరెడ్డి బి ఎ. బి యల్ గారి అధ్యక్షతను ఒక్కటిబహిరంగసభ జరిగెను శ్రీ కిం సంజీవరెడ్డి, కల్లూరు సుబ్బరాయగార్లును రాజకీయ ప్రకృతి స్థితినిగురించి మాట్లాడిరి. (స్వ వి.)

ప్రొఫెసరు రంగాగారు

చెన్నపురి, సెప్టెంబరు 7:— ప్రొఫెసరు ఎన్ జి రంగా ఎం ఎల్. ఎ. గారిని మదరాసు జెయిలునుండి వేలూరు జెయిలునకు 6 వ తేదీన మార్చి రంగాగారు యింకను 10 నెలలశిక్ష కనుభవించవలెయున్నది.

బెంగ్లూరు కాఫీ భోజనశాల

ప్రారంభోత్సవం

మదరాసు, సెప్టెంబరు 7— తిరువల్లిక్కేణిలో బెంగ్లూరు కాఫీ భోజనశాల ప్రారంభోత్సవమును నిన్న ఉదయము పల్లంబి విధిలో మదరాసు డిప్యూటీ మేయరు శ్రీ పి, యం. ఆదికేశవులు నాయకరుగారు జరిపిరి. శ్రీ ఏ. ఆర్. వి ఆచార్. శ్రీ. టి. ఏ శ్రీనివాసాచారిగార్లు మున్నగు ప్రముఖులు ఆహ్వానింపబడిరి శ్రీ నాయకరుగారు ప్రారంభోత్సవం జరుపుచూ బెంగ్లూరు కాఫీ భోజనశాలయితర భోజనశాలలకు ఆదర్శ ప్రాయముగా నుండెనని తాను ఆశించు చున్నట్లు పలికిరి యజమాని శ్రీ. ఆర్. బి రామానుజయ్యంగారు అతిథులందరిని విందు చందన తాంబూలములతో సత్కరించిరి.

విదేశధరలు

(యూరు ప్రత్యేకసర్వీస్)

లండను మార్కెటు

లండను, సెప్టెంబరు 7

తంతెమీద	కడవటిధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
	టు -4 08½	టు 4.08½
లండను - న్యూరియాను	—	—
" కిర్లిటను	—	—
" మాడ్రిడ్	37.70	37.70
" మాంట్రియల్	4.48/4.47	4 45/4.47
" అమ్సులర్‌డమ్	—	—
" బ్రుస్సెల్సుకు	—	—
" మిలాన్	—	—
" జురక్కు	17 65/17.75	17.65/17.75
" బొంబాయి (కొ)	1/6-31/32	1/6-31/32
" బొంబాయికి (వి)	1/6-1/32	1/6-1/32

(విక్రేతలు)

న్యూయార్కు దూది

న్యూయార్కు, సెప్టెంబరు 7

		కడవటిధర	నేటిధర
అక్టోబరు		9.38	9.28
డిసెంబరు		9 38	9.21
మార్చి	1941	9.23	9 11
మార్చి		9 14	9.02
మధ్యరకము బొంబాయి	Staple	9 72	9 57
	15/16 "	9 92	9 77

నీరుసెనగ

లండను, సెప్టెంబరు 7

	కడవటిధర	నేటిధర
[illegible]	1-8	
కా.	14 15 0	14 12-6
	Quoted	Quoted
	14-12 6	14 12 6
	Quoted	Quoted

[illegible]

సెప్టెంబరు 7:—

	కడవటిధర	నేటిధర
[illegible]	44/-	44

ధాన్యాగారులు

లండను, సెప్టెంబరు 7

	కడవటి	నేటి
[illegible]		
[illegible]	17 15 [illegible]	17 [illegible]
	Quoted	Quoted
[illegible]		
ఈడపుపున్నెలకు	8-2-6	[illegible]
	Quoted	

మహాత్ముని నాయకత్వం

బొంబాయిరాక విశేషము

పదవీస్వీకరణ వ్యర్థము

డా॥ పట్టాభిగారి అభిప్రాయము

చెన్నపురి, సెప్టెంబరు 8 — డా॥ పట్టాభి సీతారామయ్యగారి గౌరవార్థము నిన్న మధ్యాహ్నము ఆంధ్రమండల కాంగ్రెసు సంఘము వారిచ్చిన విందులో రాయబారులు కొంతకాలమైన తెచ్చునదా యని ప్రశ్నింపగా వారిట్లు జెప్పిరి. "వ్యాపారాపలపడగాపులు పడియుండు భిక్షకులైనను బ్రిటిషువారితో ఇట్టి పరిస్థితిలో రాజీపడుట కంగీకరింపరు. అట్టివారి, ఆత్మగౌరవముగల జాతి సంస్థ విషయమై వేరుగ చెప్పనవసరములేదు. మనతోటి మన మిత్రులు పోరునకు కాలు దువ్వుటలేదు. వారు మనవలె, పోరాటమున కీక్షుమన్నారు. అంతేగాక కాంగ్రెసువారు పూరుకుండిరి కాలము పరిపక్వమగుటచే ఇప్పుడు కార్యదీక్ష వహింపవలసియున్నది. కేవలము బ్రిటిషు సద్భావముపై నమ్మకములు కట్టుకొని పూరకుండిన ఎట్టినిక్కచ్చులు, క్లిష్టపరిస్థితులు ఏర్పడెవు గాని బ్రిటిషువారు అవలంబించిన వైఖరి మన ఆత్మగౌరవమును న్యూనతకు గురిచేయుచున్నది తలఆడిన తోకఆడవలయునను విధమున బ్రిటిషువారు యుద్ధమునకు దిగగానే మనం ప్రదేశంపు లేక మనముగూడా వారివైపున నున్నట్లు వారే ప్రకటించిరి

ప్ర- మహాత్ముడు ఇప్పుడు నాయకత్వము వహించునా?

స- నిన్నమన గనుక ఈ ప్రశ్నను మీరువైచినట్లయితే ఏమి చెప్పుటకు యోచింపండి నుండిరిది. గాని నేడు సమాధానము చెప్పుటకు నాకు ఎట్టి కష్టమును లేదు. మౌలానా జాలు, మహాత్ముడు బొంబాయివచ్చి పుష్కలముగను కార్యక్రమమును నడుపునని చెప్పియున్నాడు బ్రిటిషువారు ఎప్పుడు గాని, మనకు చేసార్పిణుండెని అవమానము మరిచిపోకుండు నాయి చేకూర్చినట్లుగ మహాత్ముడు భావింపబడుచున్నాడు.

పదవీ స్వీకరణము

ప్ర॥ కాంగ్రెసు తిరిగి పదవులు స్వీకరించవలెనని సత్యమూర్తిగారు రమ్మనుచున్నదానికి తాము ఏమి చెప్పెదరు?

స॥ ఇంతకన్న వేరువిషయ మేమియు లేదా అడుగుటకు? అయినను అడిగితిని గాన చెప్పెదను. సత్యమూర్తిగారిట్టివలెనే ఇప్పటికు ఇదిమొదటి పరాయణము గాదు. కాంగ్రెసు అధికారుల అంగీకారమును పొందినవారిట్లు చెప్పుచున్నారా యనిన యదియు సత్యమారమే యనదును. పదవీస్వీకరణము సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వము నొసంగుటకు బ్రిటిషువారి నెంతవరకు ప్రోత్సహించి, ప్రేరేపించగలదనుదృష్టితో మనమీవిషయమును ఆలోచింపవలెను. దేశస్వాతంత్ర్యసమస్యపరిష్కారము గానియెడల మంత్రులు తమ అధికారపదవుల పుష్పశయ్యలగాక కంటకశయ్యలుగ పరిభావించుటకు సందియము లేదు. తాము చేయదలచుకొన్న విధులకు, అందులకు, అప్పుడు చేయవలసిన యుద్ధములకు నిరంతరము సంఘర్షణ తప్పదు ఇప్పుడు పదవుల స్వీకరించిన సాధ్యమైనంత త్వరలో మన మంత్రులకు వారు స్వస్తిచెప్పెదరనుట నిశ్చయము. పైగా కాంగ్రెసు మంత్రులే కావలెనని వారికి పట్టు లేదు. గాని కాంగ్రెసు ఆశీర్వాదములకై వారు ఆత్రతనొందుచున్నారు. భారతదేశ నైతికబలమును పొందవలెనను వారి ఆశయము మేరకి కాంగ్రెసు. అట్టి ఆశీర్వాదమును బలమును, వారికి లభించుచో, వారు కాంగ్రెసు మంత్రులుగ ఇంకను కోరుకురా యనుట, ఎరియు సందేహాస్పదమగుచున్నవి. ఈసమస్య ఇంతటితో ఆగక మరింత సంకులమగుచున్నది ఇందులకు రాజ్యాంగశాస్త్రవిధాన ఆటంకములు, న్యాయశాస్త్ర నిబంధనలు అడ్డుగావచ్చును మన లక్ష్యమును దరిజేరుటకు, ఒకే మార్గమును,

ఫజులుహక్ ఆరోపణలకు
మహాత్ముని జవాబు

ఆంధ్రపత్రిక

1940 సం. సెప్టంబరు 8 తేది ఆదివారము

బర్మామంత్రివర్గం రాజీనామా

కుదువ వ్యాపారచట్టము

కాంగ్రెసువారు తలపెట్టినదే

డా॥ పట్టాభిగారి వివరణము

ప్రజాహితమగు మార్పు లన్నింటితోబాటు దీని నంగీకరింపక తప్పదు

షాహుకారుల ఆక్షేపణలకు సమాధానం

మదరాసు, సెప్టెంబరు 8:—

"కాలానుగుణ్యంగా దేశంలో మార్పులు జరుగుచుండును. ఇదివరకు జరిగిన మార్పులన్ని బ్రిటిషుప్రభుత్వంవారికి అనుగుణ్యంగానే జరుగుచుండినవి. ఇటీవల మార్పులు ప్రజల కనుగుణ్యంగా జరుగుచున్నవి. వ్యవసాయదారుల ఋణనివారణచట్టం కాంగ్రెసుప్రభుత్వంవారు అమలు జరిపిరి. కార్మికులు, పేదవారు, కిసు అస్తులు, వస్తువులు తాకట్టుపెట్టి అపరిమితవడ్డీ బాధలకు లోనై పీడింపబడుచున్నందున వారికి సహాయకారిగ యీచట్టం కాంగ్రెసుప్రభుత్వంవారే తలపెట్టిరి. కావున యీందలి ముఖ్యసిద్ధాంతమును ప్రజలందరు అంగీకరింపవచ్చును. ఋణదాతలపై ద్వేషంచే యిది తలపెట్టబడలేదు. అవసరమగుమార్పులు యిందులో సూచించి, ప్రజామోదమును తెలుపవలెను" అని దెల్పుచు డా॥ పట్టాభి సీతారామయ్యగారు నిన్న సాయంకాలం పీపిల్సుపార్కులో జరిగిన బహిరంగసభయందు అధ్యక్షత వహించి, తాకట్టువడ్డీలచట్టమును బలపరచిరి.

మదరాసుజిల్లా (ఆంధ్ర) కాంగ్రెసు సంఘం వారు మరి 20 కార్మిక సంఘములు యీ సభను ఏర్పాటుచేసినవి. గౌ॥ రామదాసు పంతులు, కె. జి. శివస్వామయ్యరు, తట్టాశామవాచార్లు, బి. ఎస్. మూర్తి, రామచంద్రుని వెంకటప్పు మున్నగు పెద్దలును, కార్పొరేషను నాయకులును కార్మికులు విశేషముగను సభకు వచ్చియుండిరి. ఉపన్యాసాలన్ని దేశభాషలలో జరిగినవి.

పి. ఆర్. కె కర్మ ఎం. ఎల్. ఎ. గారు డా॥ పట్టాభిగారిని సభకధ్యక్షత వహింపగోరుచు తాకట్టుఋణములచట్టం ప్రభుత్వంవారు గజిటులో ప్రకటించి యీ నెల 13 వ తేదీలోగా అభిప్రాయం తెలుపగోరిరి గ్రామ, ప్రజామోదము తెలుపుటకును, అవసరమగు మార్పులు సూచించుటకును యీ సభ యేర్పాటు చేయబడినదని దెలిపిరి. శ్రీ దళవాయిగారు సూచనను బలపరచిరి.

డా॥ పట్టాభిగారు ఉపన్యసించుచు, నేడు రెండు విన్నపములు తన కందజేయబడినవనియు, అందు ఉత్తరదేశ వ్యాపారస్థులసంఘం మొకటి చట్టమునకు ఆక్షేపణ తెలిపెననియు, మార్వాడీలు వడ్డీవ్యాపారమును చేయుచున్న మార్వాడీలు ఉత్తరాదివారు గనుక అట్లు పేరు పెట్టుకొనుచున్నారు. బాగానేయుంది, కాని కాంగ్రెసుప్రభుత్వం లేనపుడు గవర్నరుప్రభుత్వం యీచట్టమును తెచ్చుచున్నది కావున ప్రజలంగీకరింపరాదని, వారు చెప్పిన ఆక్షేపణ సరికాదనిరి. ఈఆక్షేపించినవారే ముందుగ యుద్ధవిధికి ధనమిస్తారు. విదేశగుడ్డలు విక్రయిస్తారు. కాంగ్రెసుప్రభుత్వం. తిరిగివచ్చినపిదపమాత్రం యీచట్టమును వీరంగీకరిస్తారని నమ్మకమేమిటి?

ఇదివరకున్న విద్యావిధానం, న్యాయవిధానం, మారినట్లే, త్రాసుడు, పరదేశవస్తువిక్రయం మాన్పించినట్లే, వడ్డీవ్యాపారమునందు గూడ చట్టం మార్పవలసివచ్చుచున్నది. విద్యావిధానం మార్పుట మేష్టరుల పైకోపంచేతి, న్యాయవిధాన మార్పుట జడ్జీలపైకోపంచేత కాదు. కాలికి ముల్లుగుచ్చుకుంటే ముల్లుపారవైచి జోడుతొడుక్కొని నడుస్తాము. అట్లాగే అవసరంకొద్ది యీచట్టం చేస్తున్నాము కాని మార్వాడీలపై కాబూలివారిపై ద్వేషంచేతగాదు. వ్యవసాయదారుల కష్టంబాపుటకు కాంగ్రెసుప్రభుత్వం చట్టం చేసింది ఇపుడు కార్మికుల ఋణబాధ తొలగించుటకు వడ్డీవ్యాపారచట్టం చిత్తు తయారుచేసింది కాని అసులు జరిపేలోపల స్వతంత్రసంపాదనకై రాజీనామా నిచ్చిరి.

మనదేశంలో వడ్డీవ్యాపారం త్రాసుతో సమానమైనదిగ చూచేవారు. వైద్యానికి డబ్బు పుచ్చుకున్నవారు వడ్డీపుచ్చుకునేవారితో సహపంక్తి భోజనంకూడదన్నారు. నేను యీరెండు పాపాలుచేశాను. (నవ్వు) ఇపుడు బుద్ధితెచ్చుకొని మానేసేను. కొరాసు ప్రకారంగూడ వడ్డీవ్యాపారం "హరాం" అనిపించుకుంటుంది. ఋణదాతలు కొంత తప్పుచేస్తారను నమ్మకంతోనే యీ చట్టం చేయబడుచున్నది. ప్రమాదకరమగు వ్యాపారాలకువలె యీవ్యాపారానికి లైసెన్సు పొందాలన్నారు. ఆరేండ్లక్రిందటనే అ. భా. బ్యాంకింగు విచారణసంఘంవారు కోఆపరేటివు బ్యాంకులు, ఇతరబ్యాంకులు తప్ప ప్రైవేటు వ్యక్తులు వడ్డీవ్యాపారం చేయరాదని శిఫార్సు చేసియుండిరి. అది వెంటనే అమలుజరుపులకు క్రొత్తబ్యాంకులు ఎక్కువగా సృష్టించాలి అందుకు కొంతకాలం పట్టును. కావున యీ చట్టం మీ ముందుకు వచ్చింది.

ఇందు రెండు ముఖ్యమూత్రములు గలవు. వడ్డీవ్యాపారం లైసెన్సు పొందేవారు యోగ్యులుగా నుండాలన్నారు. యోగ్యుల నిర్వచనం ఏమిటి? దొంగవస్తువులు తెచ్చి తాకట్టుపెట్టి లాభం పొందేవారుగూడ గలరు. కావున దొంగతనాలు పట్టువడుటకు దేశంలో శాంతి కాపాడుటకు వ్యాపారస్థులు ప్రభుత్వంవారి స్వాధీనంలో నుండవలసియున్నందున లైసెన్సు ఏర్పాటుచేసిరి. వ్యాపారం జరిపే చోటుగూడ మంచిదిగా నుండాలన్నారు. ఈ లైసెన్సు యిచ్చే అధికారం పోలీసువారికి ఉంటే కష్టంగా నుంటుందని ఒకఆక్షేపణ తెలుపబడెను అంటే లంచాలు పుచ్చుకుంటారనేమో సందేహం. అట్లయితే ప్రభుత్వశాఖలలో ఏశాఖలలంచాలకు లోనుకాకుండా ఉందో చూరు చెప్పగలుగుతే వారికే యీ లైసెన్సుఇచ్చే అధికారం యిమ్మని కోరదాం (నవ్వు). ఆ అధికారం గౌరవంగల ఉద్యోగులకు యిస్తే చాలును.

కొన్ని సూచనలు

ఇక వడ్డీరేటు 6¼% వంతు చాలతక్కువని వేరొక ఆక్షేపణగలదు. వ్యవసాయ ఋణాల చట్టంలో యీరేటు స్థిరంయింపబడినది కావున అదే అంగీకరించుట మంచిది. స్త్రీతీపేటలో కాబ్బోరేషను కార్మికులవద్ద యీవ్యాపారస్థులు నూటికి 75 వంతున వడ్డీతీసుకొనుచున్నారు. అది ఎన్నితరాలవరకూ తీరదు. అట్టివారికి అవకాశముండకూడదు. వసూలు చేసేటప్పుడు ఋణస్థులను నానాబాధలు పెడుతున్నారు. అందుకు అవకాశం లేకుండా, ఋణంయిచ్చేవారు స్వయంగాపోయి వసూలుచేయరాదని నాగపూరులో చట్టంవలె నిర్ణయించాలి. తాకట్టువస్తువులు ఎప్పుడంటే అప్పుడు ఋణస్థునకు చూపవలెననుగూడ నిర్ణయించాలి. వడ్డీయేకాక చార్జీలు అని వేరొక రునుముగలదు. ఇవి పెరగకుండా చూడాలి. నగ విలువకట్టుట, భద్రపరచుట ఋణదాతయొక్క బాధ్యతకు చెందినదే కనుక యీ చార్జీలు ఋణస్థునివద్ద గైకొనరాదు.

దొంగసొమ్ముని షాహుకారికి అనుమానం ఉన్నపుడు వెంటనే పోలీసుకి ఒప్పగించాలని ఒక మరతుగలదు. అది షాహుకారులు దుర్వినియోగపరచి అనవసరంగా పేదవారిని హింసించినచో షాహుకారికి జరిమానావిధించే ఏర్పాటు ఉండాలి. అని మరికొన్ని ఉండవలసిన మార్పులను సూచించి, రామదాసు పంతులు శంకరనారాయణయ్యరు మున్నగు వక్తలుగల ఉపసంఘము నియమించి తన సవరణలను ప్రభుత్వంవారికి సూచించి, చట్టమును యీసభవారు ప్రజలందరును ఆమోదించాలని అధ్యక్షులు కోరిరి.

రామదాసు పంతులుగారు

వి. రామదాసుపంతులుగారు కాంగ్రెసువారుగూడ యీ చట్టాన్ని బలపరుస్తున్నారని స్పష్టంచేయుటకే తానుజబ్బుగానున్నా యీసభలో పాల్గొనుటకు వచ్చితినని చెప్పిరి. చట్టములో చేర్చవలసిన మార్పులనుగూర్చిన తీర్మానం ప్రతిపాదించుచు దీర్ఘముగా ఉపన్యసించిరి. ఇటువంటిచట్టం అవసరమని ప్రజలలో ఆందోళన 1928-31 సం॥లలో విచారించిన బ్యాంకింగు విచారణ సంఘమువారికే తాను స్పష్టపరచితినని దెలిపిరి.

వడ్డీవ్యాపారానికి లైసెన్సు పుచ్చుకోవడం గౌరవహానికాదు; లాయరు, వైద్యవృత్తులకు గూడ లైసెన్సు గలదు. లైసెన్సుపొందవలసిన వృత్తులసంఖ్య హెచ్చిపోవుచున్నది కావున ప్రభుత్వంవారు ప్రత్యేకంగా ఒకలైసెన్సు డిపార్టుమెంటు స్థాపించవలెనంచిరి. వడ్డీరేటు 6¼% నిర్ణయించాలి, లేదా రిజర్వుబ్యాంకు వడ్డీకన్న 3½% వంతుకి మించియుండరాదని నిర్ణయించినా చాలును. ఏబ్యాంకులలోగూడ 3 కి మించి వడ్డీ లభించదు కంపెనీలు, బ్యాంకులు చట్టం నుండి మినహాయింపబడినవి. కంపెనీలనగానే, మార్వాడీయు అతనిభార్య, కుమారుడు కలసి రూ 100 చెల్లించి ఒకప్రైవేటుకంపెనీగా రిజిస్టరయి, యీ నిబంధనలను తప్పించుకోవచ్చు. అట్లు జరుగకుండుటకై ప్రైవేటుకంపెనీలు చట్టంనుండి మినహాయింపబడరాదనిరి. దొంగవస్తువని అనుమానం ఉంటే పోలీసుకి రిపోర్టు చేయడం అవసరమే. షాహుకారు అక్రమంగా రిపోర్టుచేస్తే సామాన్యచట్టంలో డామేజినూటు అవకాశం ఉండనే ఉంది కావున యీ చట్టంలో ఉండనవసరంలేదేమోననిరి చార్జీలు వసూలుగూర్చి, ఇండ్లద్దె, తాకట్టు నగలు భీమాచేసి భద్రపరచుట మొదలగు ఖర్చులకుగాను షాహుకారులు ఋణస్థులవద్ద కొంత పుచ్చుకొనుట ఇంగ్లాండు చట్టంలోగలదు. ఇదికూడ యింకేమిచేర్పరాదని గట్టం రూల్సులో చేర్చినచాలుననిరి. లైసెన్సు నిరాకరింపబడినచో ప్రభుత్వంవారికి అపీలు చేసుకొనుటకు అవకాశం ఉండాలనిరి.

తాకట్టు ఋణస్థులు చాలపేదవారుగా ఉంటారు గాన, ఋణం చెల్లించినగతిని సంపాదించుటకు స్టాంపుడ్యూటీ కట్టి దావా చేయలేరు గావున, కోర్టులో డబ్బు చెల్లించినచో సులభంగా చవకగా తగవు పరిష్కారం అయ్యే ఏర్పాటు ఉండాలనిరి. షాహుకారబ్యాంకులు తప్ప యింకెవరు వడ్డీవ్యాపారం చేయరాదని తమ స్వంత అభిప్రాయమనియు, పైన తెలిసినటువంటిమార్పులు ఎన్నో చట్టంలో చేయవలసియున్నవనియు, చట్టం ఉద్దేశం మంచిదేననియు, నగరంలో అన్నిప్రాంతములందు ఋణస్థులచేసి చట్టం బలపరచాలనియు కోరిరి.

కె. జి. శివస్వామిగారు, శంకరనారాయణయ్యరుగారు కొందరు కార్మికసంఘముల ప్రతినిధులు బలపరచినపిదప యీదిగువ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడినది:—

"పదువవ్యాపారస్థులచట్టమును యీసభవారు ఆమోదించుచు, యీదిగువ సవరణలు చేయవలెనని ప్రభుత్వంవారిని కోరుచున్నారు:—

కంపెనీలిచ్చే ఋణములకు మినహాయింపరాదు-లైసెన్సుయిచ్చే అధికారం ప్రత్యేకశాఖకుగాని, రివెన్యూ లేక రిజిస్ట్రేషనుశాఖకుగాని ఉండవలెను—పీనలుకోడులో సూచించిన నేరములు చేసినపుడే లైసెన్సు నిరాకరింపవలెను-లైసెన్సు అంతమొందినపిదప కుదువవస్తువు తీసుకొనుటకు ఋణస్థునకు అధికారముండవలెనుకాని, ఋణం వసూలుచేయుటకు షాహుకారుకి అధికారం ఉండరాదు-లైసెన్సు నిరాకరించినచో అపీలు చేసికొను అవకాశముండవలెను-ఋణస్థుని రక్షణకు తగు నిబంధన లుండవలెను-ఋణస్థులకు త్వరగ చౌకగ న్యాయం చేయూరే యేర్పాటు చట్టంలో ఉండాలి—వస్తువు లివ్వకున్నా, లెక్కలు సరిగావేయకున్నా శిక్షలుండాలి—వస్తువు వేరొకరివద్ద తిరిగి తాకట్టుపెట్టుటకు తగు నిబంధనలుండాలి—అక్రమంగా పోలీసుకి ఒప్పగించినచో షాహుకారుకి జరిమానా యేగాక ఋణస్థునకు నష్టపరిహారమివ్వాలి—లైసెన్సుయిచ్చే అధికారులు లెక్కలు తనిఖీ చేయుచుండాలి — చార్జీల రేటుచట్టంలో పేర్కొనాలి.

(2) ఈదిగువవారు ఉపసంఘంగా నేర్పడి పైసవరణలగల ప్రణాళిక తయారుచేయ నియమింపబడిరి: పి. ఆర్. కె కర్మ ఎం. ఎల్. ఏ., జి. కృష్ణమూర్తి ఎం. ఎల్. ఎ, వి. రామదాసు పంతులు, కె. జి. శివస్వామి, వరదాచారి, బాబు సాహేబు, ఆర్. ఆర్. దిలవాయి, శంకరనారాయణయ్యరుగార్లు.

బి ఎస్. మూర్తిగారి అభినందనాలతో సభముగిసెను. ప్రభుత్వంవారు చట్టాన్ని ఉపసంహరించకుండా మార్చాలని వీరు చెప్పిరి.

మైసూరు మహారాజు పట్టాభిషేకోత్సవము

శ్రీ జయచామరాజ ఒడయరు బహాదరువారు.

(జీవిత సంగ్రహము)

నేడు మైసూరు మహారాజు ఘనతవహించిన శ్రీ జయచామరాజ ఒడయారుగారి పట్టాభిషేకము జరుగుచున్నది. కావున వీరి జీవితచరిత్ర పాఠకులకు తెలిసికొనదగినదై యున్నది. వీరు శ్రీ॥శ్రీ॥ మైసూరు యువరాజు శ్రీ కంఠీరవ నరసింహ రాజుగారి ఏకైకపుత్రులు. జననము 1919 సం॥రము. వీరు మైసూరువిశ్వవిద్యాలయమునందు బి. ఏ. ప్రథమతరగతిలో నుత్తీర్ణులైరి. వీరు చదువుకొనుచుండినపుడు విద్యా సముపార్జనమునందు పట్టుదల, దీక్షవహించిరి. చరిత్రరాజకీయములు వీరి అభిమానవిద్యలు. భారతదేశసమస్యలను, అంతర్జాతీయవ్యవహారములను వీరు బాగుగా నవగాహన చేసుకొని, తన ఉపాధ్యాయులతో వానినిగూర్చి చర్చించుచుండిరి. ఈచర్చలో వారు కుశాగ్రబుద్ధి కనబరుచుచుండిరి. మహారాజుగారి హిస్టారికల్ ఆసోసియేషను గౌరవాధ్యక్షులుగా వీ రెన్నుకొనబడియుండిరి. సభను ప్రారంభించుచు ఆయన యిచ్చిన ఉపన్యాసములో రష్యా-జపాను సంబంధములు చెడియున్నవని ఆయన తెలిపిరి.

మహారాజుగారు దానములకు పేరుగొందినవాడు. ఆయన తోడ్పడనిచో అనేక సంస్థలు అభివృద్ధియందుండెడివి కావు. వీరు అనేక గ్రంథములను చదివి జ్ఞానము సంపాదించిరి. ఉదయము బ్రహ్మముహూర్తమున లేచి ప్రార్థనాదికములైన తరువాత ఆయన తన కార్యములన్నిటిని నిర్వర్తించుచుండును. హిందీ భాష వీరు చదువుకొనిరి. సంగీతము వీరి అభిమాన విద్య. చదువుకొన్న రోజులలో వీరు నిరాడంబరముగాను, అందరియెడల అనుకూలభావతోను ప్రవర్తించుచుండిరి. ముందు తాను రాజు కాగలము గదా యని గ్రహించి, రాజు నిర్వహింపవలసిన పనులన్నిటిని నేర్చుకొనుచుండిరి. వీరు మంచివక్త. కన్నడ భాషాభిమాని.

పట్టభద్రుడైన తరువాత పరిపాలనా విషయములలో తర్ఫీదు పొందుటకు నియోగింపబడెను. ఇండియను సివిల్ సర్వెంటు అధికారి ఎల్విన్ గారు వీరికి సహాయపడుగా నియమించబడెను. మైసూరు పరిపాలన మెట్లు జరుగుచున్నది వీరు నేర్చుకొనిరి. మైసూరు జిల్లాలోని కొన్ని తాలూకాలలో శ్రీ వార్షికపంచారము గావించి రయితుల కష్టనిష్ఠురములన్నియు కనుగొనెను. పబ్లిక్ వర్కు, విద్యుచ్ఛక్తి, రైల్వేలు, పరిశ్రమలు, పూర్వ వస్తుపరిశోధన శాఖలవారు తమ తమ శాఖల పనిని శ్రీవారికి బాగుగా తెలియజెప్పిరి.

చర్కారీ మహారాజుగారి కుమార్తెను వీరు 1938 సం॥ మేలో వివాహమాడెను. 1087 సం॥లో శ్రీవారు దూరప్రాచ్య దేశములలో పర్యటనము గావించిరి. 1939 సం॥లో తన తల్లిదండ్రులతోను, సోదరీమణులతోను ఐరోపా ఖండమునకు వెళ్లెను. యుద్ధము ప్రారంభమగుటచేత 1939 సం॥అక్టోబరులో వీరి స్వదేశమునకు తిరిగి రావలసినవారైరి.

1940 సం॥ సెప్టెంబరు 8 తారీఖున వారి సంపూర్ణ రాజ్యాధికారము లాసంగబడుచున్నవి.

విద్యాధికుడును వైజ్ఞానియు, పరిపాలనాదక్షుడును, సహృదయుడును, ధార్మికుడు నగు వీరి రాజ్యకాలమున మైసూరు అభివృద్ధియం దుండునని ఆశించుచున్నాము.

రాజకీయ ఖైదీల విడుదల

మైసూరు ప్రభుత్వ ప్రకటన

బెంగుళూరు, సెప్టెంబరు 8:—

మైసూరు మహారాజు నేడు జరుగుచున్న తమ పట్టాభిషేక మహోత్సవము సందర్భమున చాలమంది ఖయిదీలను విడుదల చేయుటకు ఉత్తరువు గావించిరి.

ఈ యుత్తరువు ప్రకారము, రాజకీయ కారణములచే శిక్షల ననుభవించుచున్నవారును, జరిమానాల చెల్లింపకపోవుటచే కారాగారమునం దుంచబడినవారును అందరును వదలివేయబడుదురు. 21 సంవత్సరములకు లోపు వయస్సుగల ఖయిదీ లందరును, ఒకనెలలోపు శిక్షలు మాత్రమే విధింపబడి అందు మూడవ భాగము ననుభవించినవారును గూడ వదలివేయబడుదురు. స్త్రీ ఖైదీలలో—విడుదలవలన సంఘశాంతికి అపాయము గలుగనివారందరును వదలివేయబడుదురు.

పై నుదహరింపబడినవారుగాక మిగిలియున్న మగ ఖయిదీలలో మంచి చెడ్డల నాలోచించి నూటికి 10 వంతుల ఖయిదీలు వదలివేయబడుదురు.

పై నియమములక్రింద, విడుదలగాక ఇంకను మిగిలియున్న ఖయిదీల శిక్షలు ఈక్రింది విధముగ తగ్గింపబడును:

(1) ఒకనెలలోపు శిక్షలు విధింపబడి అందు మూడవవంతు శిక్షను అనుభవించని ఖయిదీలకు వారికి మిగిలియున్న 2-3 వంతులు తగ్గింపబడును.

(2) ఒకనెలకంటె ఎక్కువఆరు నెలలకులోపు శిక్షలుగల ఖైదీలకు 15 రోజులు రిమిషను ఇవ్వబడును.

(3) ఆరు నెలలకుపైన- ఒక వత్సరము నకు లోపుశిక్షలు గలవారికి ఒక నెల తగ్గింపబడును.

(4) ఒక వత్సరముకంటె ఎక్కువ శిక్ష విధింపబడిన ఖయిదీలకు అసలు శిక్ష లో వత్సరమున కొకనెల చొప్పున రిమిషను ఇవ్వబడును.

కెరోలురాజు హత్యాప్రయత్నం విఫలమగుట

ఐరన్‌గార్డు పక్షీయుల దుండగములు

ఆక్సిసు రాజ్యములయెడల్జరుమేనియా నియంత భక్తి

రాజమాత దేశమునకు తిరిగి వచ్చుట

లండను, సెప్టెంబరు 8:—

రుమేనియారాజ్యసింహాసనమును త్యజించి వెళ్లిపోవుచున్న కెరోలురాజును హత్యచేయుటకు కొందరు నిన్న ప్రయత్నించిరని బెల్‌గ్రేడు నుండి వచ్చినవార్త దెలుపుచున్నది.

కెరోలు నిన్నటిదినం స్పెవలు రైలులో బుఖారెస్టునుండి బెల్‌గ్రేడునకు ప్రయాణమైనట్లు చుండెను. ఆ రైలు సరిహద్దుల చేరునుసమయమున ఐరన్‌గార్డు పక్షీయులు కొందరు, ఒక్కుమ్మడిగా, దానిపైన తుపాకులు ప్రేల్చిరి. రైలు పెట్టెలపైన చాల తూటాకి గుండ్లు గుర్తులు కనుపించెను. కాని యెవరికిని గుండు దెబ్బలు తగులలేదు. కెరోలు రాజు మాత్రము తన ప్రయాణమును యథాపూర్వముగనే సాగించెను. అతడు బెల్గ్రేడునుండి ఇటలీమీదుగా స్విట్జర్లండువెళ్లును.

సురక్షితముగ యుగోస్లావియా చేరుట

బెల్గ్రేడు, సెప్టెంబరు 8:—

కెరోలురాజు క్షేమముగ, యుగోస్లావియా సరిహద్దుయందలి కిల్‌యండా రైలుస్టేషనును చేరెనని దెలియుచున్నది వారివెంట లూపెస్కూ సతి ఆమెతండ్రి మరి 31 మంది గలరు. కెరోలు, స్విట్జర్లండులో ఒక నెలరోజు లుండుట కనుమతి యొసగబడెనని తెలియుచున్నది.

ప్రాతరాజు కెరోలు దేశము వదలిపోయెను

బుఖారెస్టు, సెప్టెంబరు 7:—

కెరోలురాజు నేడు ఉదయం 4 గంటలకు విమానముపై రుమేనియా వదలిపోయెనని తెలియుచున్నది. అధికారరీత్యా యిది స్థిరపరుపబడలేదు. కెరోలురాజు స్విట్జర్లండు వెళ్లును యుగోస్లావేకియన్ సరిహద్దులకు వచ్చెను. అతనితో మేడెమ్ లూపెస్కూగారును, 8౯ మంది సర్దారులునుండిరి. రాజుగారు కొన్నాళ్లపాటు స్విట్జర్లాండులో నుండెదరు.

ఆక్సిస్‌యెడల ప్రధాని భక్తి

బర్లిన్, సెప్టెంబరు 7:—

జర్మనీ, ఇటలీ దేశస్థుల యెడల రుమేనియా ప్రజలకు కలభక్తిని ప్రకటించుచు జనరల్ ఆంటి నెస్కూగారు హిట్లరు ముసులినీగారలకు బుఖారెస్టునుండి పంపిన తంతివార్తలను అధికారియల్ జర్మను న్యూస్ ఏజన్సీవారు ఉల్లేఖించుచున్నారు. (రూటర్)

రుమేనియా విషమస్థితి తొలగుట

బుఖారెస్టు, సెప్టెంబరు 7:—

మైకేలురాజుతల్లి ప్రిన్సెస్ హెలెను జర్మనీనుండి ప్రత్యేక రైలుబండిలో రుమేనియాకు వచ్చెను. ఈమె 10 సంవత్సరముల క్రిందట జర్మనీకివెళ్లి అచ్చట ప్రవాసమునందుండెను. ఇన్నాళ్ల తరువాత దేశమునకు తిరిగివచ్చిన తనమాతను రాజరాజభవనమునకు ఆహ్వానింపవేకువజామున మైకేలురాజు సిద్ధముగా నుండెను. ఇన్నాళ్ల తరువాత రాజమాత దేశమునకు తిరిగివచ్చినందులకు ప్రజలు సంతోషముగనున్నారు. ఇంతియగాదు, ప్రధాని జనరల్ ఆంటోనెస్కూగారు అధికారమునందు స్థిరపడుటచేత దేశములో అల్లరులు జరుగనను భయము గూడ తగ్గిపోయినది. ఐనను, తన అనుచరులకు గల భిన్నాశయములను సమన్వయముచేయు కష్టసమస్య ఆంటోనెస్కూగారి నెదుర్కొనుచున్నదని గ్రహింపబడుచున్నది. రాత్రి రాజభవనమునెదుట ప్రదర్శనములు నెమ్మదిగా జరుగుటచేత రుమేనియాచరిత్రలో మహానిమ్న స్థితి తొలగిపోయినదని తలపబడుచున్నది. కాని జర్మనీ, రష్యా వారి ఉద్దేశ్యము లేమో తెలియుట లేదు. రుమేనియా వ్యవహారములలో జర్మనీవారు జోక్యము పుచ్చుకొందురను భయము తొలగలేదు. రష్యా వారి వైఖరిగూడ ఆదుర్దా కెడమిచ్చుచున్నది.

తాత్కాలికప్రభుత్వ మేర్పడుట

బుఖారెస్టు, సెప్టెంబరు 7:—

జనరల్ ఆంటోనెస్కూగారు తాత్కాలిక ప్రభుత్వము నొకదాని నేర్పరిచిరి. ఈ మంత్రివర్గములో జిస్తర్వాగారతప్ప తక్కిన ప్రాతమంత్రులందరు నున్నారు. వారు రాజభక్తి ప్రకటనములు గైకొనిరి. (రూటరు)

రుమేనియావారు ఖాళీచేయుట

బుఖారెస్టు, సెప్టెంబరు 7:—

హంగేరికిచ్చిన ట్రాన్సిల్వేనియానుండి రుమేనియన్లు వెళ్లిపోయిరని రుమేనియావారు ప్రకటించుచున్నారు. శాంతియుతముగా, సంఘర్షణలు లేకుండ, నిర్ణీతకార్యక్రమము ననుసరించి రుమేనియావారు ఖాళీచేయుట జరిగెను.

మాల్టారక్షణకు క్రొత్త యుద్ధనావలు

మాల్టా, సెప్టెంబరు 7,-

తూర్పు మెడిటరేనియను ప్రాంతములోయుద్ధనావలను ఎక్కువ చేయుచున్నామని చర్చిలుగారు పార్లమెంటులో ప్రకటనచేయుటకుకొన్ని గంటలముందుగా మాల్టారేవుకు క్రొత్త బ్రిటిషు యుద్ధనావలు వచ్చి చేరెను. ప్రజలు అమితమైన ఉత్సాహమును ప్రకటించిరి. (రూటరు)

ఇంగ్లండుకే ఎక్కువ విజయావకాశము

నావికబలము ఇంగ్లండును కాపాడినది

అమెరికానావికశాఖాకార్యదర్శి అభిప్రాయము

హానలూలు, సెప్టెంబరు 7:—

అమెరికాసంయుక్తరాష్ట్రముల నావికశాఖాకార్యదర్శి కలనల్ ఫ్రాంకునాక్సుగారు యుద్ధనావలనిన్యాసములను పరిశీలించుటకై ఇక్కడికి వచ్చిరి. వారిని దర్శించి ప్రశ్నించగా ఈక్రింది అభిప్రాయము తెలిపిరి:—

"ఇప్పుడు జర్మనీకన్న ఇంగ్లండుకు ఎక్కువ విజయావకాశ మున్నదని స్పష్టముగా చెప్పవచ్చును. ఒకనెలరోజులక్రిందట ఇట్లు చెప్పగలిగియుండెడివాడనుగాను. ఇంగ్లండుకు గల పెద్దయుద్ధనావలే ఆదేశమును రక్షించినవి." (రూటరు)

పెరాగ్వియా అధ్యక్షుని మరణం

బూనాయిరస్, సెప్టెంబరు 8:—

పరాగ్వియా దేశాధ్యక్షుడగు పెలిక్స్ ఎస్టిగరిబియా సేనాని, విమానప్రమాదములో మరణించెను. (రూటరు)

Printed & Published by S. Sambha Prasad, at the Andhra Patrika Press, 5 & 7, Thambu Chetty St., Madras.